పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా



## భారీ వర్షాలకు కొట్టుకుపోయిన

# "పాడి -రత్నంపేట"ల మధ్య వంతెన

### పది గ్రామాల ప్రజలకు నిలిచిన రాకపోకలు.

### అధికారులు స్పందించి రాకపోకలు జరిగేలా చూడాలి

**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 3:**
దశాబ్దాలుగా మరమ్మత్తులకు చేరి ఉన్న పాడి -రత్నంపేట ల మధ్య వంతెన మూడు రోజులగా తుఫాన్ భారీ వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయింది. దింతో వంతెన దాటి రాకపోకలు సాగించే దాదాపు పది గ్రామాల ప్రజలతో పాటు పంట పొలాలకు వెళ్లి రోజు వారి కూలీ,వ్యవసాయం చేసి జీవించే వారికి పూర్తిగా రాకపోకలు లేక తీవ్ర అవస్థలుపడుతున్నారు. మండలంలోని" రత్నంపేట -పాడి" ల మధ్య ఇదే మండల వాసులైన దాదాపు 15గ్రామాల గిరిజన ప్రజలకు మండల కేంద్రమైన కొయ్యూరు, మైదాన ప్రాంతమైన కృషదేవిపేట వెళ్లేందుకు ఈ రోడ్డు దగ్గర రహదారి. ఈ రోడ్డు మధ్యలో తాండవ కు చేరే కొండగెడ్డల నుండి వచ్చే నిరంతా "పాడి -రత్నంపేట"ల మధ్యలో ఉన్న కాలువ పై నుండే రాకపోకలు సాగించాలి నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ రెండు గ్రామాల మధ్యలో వంతెన శిధిలావస్థకు చేరి ఇరవై ఏళ్ళు అవుతున్న పూర్తి స్థాయి లో రిపైర్ చేయక పోవటంతో మూడు రోజుల భారీ వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయింది. దింతో గెడ్డ అవతల ఉన్న కొత్త పాడి, పాత పాడి, కన్నంపేట, కొత్తూరు, రాంనగర్, లొద్ది గ్రామాలతో పాటు,ఇవతల ఉన్న రత్నపేట, కాపు రత్నంపేటతో పాటు మైదాన ప్రాంతం నుండి ఏజెన్సీ వెళ్లి వారంతా గెడ్డ కొట్టుకుపోవటంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా పంటలు పండించే రైతులు, రోజు వారి, ఇతర వృత్తు ల్లో పనిచేసే వారంతా పదిహేను కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లే పరిస్థితి నెలకొంది. జిల్లా కలెక్టర్, ఐటిడిఈ ప్రాజెక్ట్ అధికారి, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరావు,లు తక్షణమే స్పందించి కొట్టుకుపోయిన పాడి -రత్నంపేట ల మధ్య వంతెన ను నిర్మించి తమ గ్రామాల ప్రజలకు పూర్తి స్థాయి రాకపోకలు కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# తూతూ మంత్రంగా భూ పరిష్కార గ్రామసభ

### భూ వివాదం పరిష్కరానికి చొరవ చూపని అధికారులు

### పెండ్లి మామిడి గ్రామస్తుల ఆరోపణ



**చింతపల్లి సెప్టెంబర్3 పెన్ పవర్**
మంగళవారం పంచాయతీ కేంద్రంలోని చౌడుపల్లి సచివాలయంలో ఏర్పాటు చేసిన భూ పరిష్కార గ్రామసభ తూతూ మంత్రంగా సాగిందని పెండ్లి మామిడి గ్రామస్తులు ఆరోపించారు. పెండ్లి మామిడి, చౌటపాడు గ్రామాల మధ్య ఏర్పడిన భూ వివాదం పరిష్కరించేందుకు మంగళవారం పంచాయతీ కేంద్రంలోని సచివాలయంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభ నిర్వహించిన తీరుపై పెండ్లిమామిడి గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామ సభకు విచ్చేసిన అధికారులు భూవివేదం పరిష్కరించే దిశగా ఏమాత్రం చొరవ చూపలేదని అన్నారు. గ్రామ సభలో సర్పంచ్, ఎంపీటీసీతో పాటు అనేకమంది పంచాయితీ పెద్దలు ఉన్నప్పటికీ ఎవరికి మాట్లాడే అవకాశం ఇవ్వలేదని వారు ఆరోపించారు. 1962లో పెండ్లి మామిడి గ్రామం ఏర్పడిందని నాటినుండి 2006 వరకు భూ వివాదానికి కారణమైన 42 ఎకరాల పోడు భూమిని తమ గ్రామస్తులే సాగు చేసుకుంటున్నారని అన్నారు. 2006లో పోడు భూముల పట్టాలకు దరఖాస్తు చేయగా అప్పటి అధికారులు తమ దరఖాస్తులను తిరస్కరించారని, నాడు పెండ్లి మామిడి, చవటపాడు గ్రామాల మధ్య మొదలైన వివాదం నేటికీ కొనసాగుతుందని అన్నారు. ఈ వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ గత ఏడాది మా గ్రామం తరపున హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగిందని, కోర్టు ఆదేశాలతో గ్రామసభ ఏర్పాటు చేసిన రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు గ్రామసభను పరిష్కార దిశగా నడిపించలేదని అసహనం వ్యక్తం చేశారు. గ్రామ సభకు విచ్చేసిన స్థానిక సర్పంచ్, ఎంపీటీసీతోపాటు పంచాయితీ పెద్దలలో ఏ ఒక్కరి సలహా తీసుకునేందుకు మక్కువ చూపకుండా సభ వాయిదా వేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలిత, గిరిజన సంఘం నాయకుడు సాగిన చిరంజీవి గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనుమతిలేని అంతస్తులు

# నిర్మాణం సాధ్యమేలా ?

### నోటీసులతో సరిపెట్టుకుంటున్న పంచాయతీ, రెవిన్యూ అధికారులు





**అరకులోయ పెన్ పవర్ 3**
ప్రభుత్వ అనుమతిలేని, అక్రమ బినామీ నిర్మాణాలు సాధ్యం ఎలా ? అని స్థానిక గిరిజనులు ప్రశ్నిస్తున్నారు, నోటీసులతో సరిపెట్టుకుంటున్న పెద్దలబుడు పంచాయితీ అధికారులు, వివరాలు ఇలా ఉన్నాయి, అరకులోయ మండల కేంద్రం పెద్దలబుడు పంచాయితీ, సాయి కాన్వెంట్ పాఠశాల ఎదురుగా ప్రభుత్వా అనుమతి లేకుండానే దర్జాగా బహుళ అంతస్తుల నిర్మాణం సాధ్యం ఎలా ? పంచాయతీ, రెవిన్యూ అధికారుల పాత్ర పై అనుమానం వ్యక్తం చేస్తూన్నా పలువురు గిరిజనులు,అధికారుల అండదండల లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణం సాధ్యమేనా అంటున్న స్థానికులు. ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాసులకు కక్కుర్తిపడి అక్రమ బినామీ భావనలకు వత్తాసు పలుకుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయిని. ప్రభుత్వ అనుమతిలేని బహుళ అంతస్తుల నిర్మాణం సాధ్యమేనా ? అని విమర్శిస్తున్నారు. నాలుగోవ బహుళ అంతస్తుల నిర్మాణానికి, నోటీసులు ఇస్తూ కాలయాపన చేస్తున్నారని విశ్వాసానీయ సమాచారం. నూతన భవనం నిర్మాణానికి, పీసా కమిటీ తీర్మానం, పంచాయతీ అప్రూవల్, ఎన్ఓసి, ఎల్పిసి, బిల్డింగ్ ప్లాన్, ఇల్లు పన్ను, బోరు బావి రసీదులు, అనుమతి పత్రాలు లేకుండా అధికారులు ఎలా మౌనంగా ఉంటున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. 1/79 చట్టాన్ని ధిక్కరిస్తూ గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ, ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న ప్రభుత్వ అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గిరిజనులు. ప్రభుత్వ అనుమతి లేని బహులంతస్తుల నిర్మాణం పనులు నిలిపివేయాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల ఏజెన్సీ సబ్ కలెక్టర్ జడ్జి కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరిస్తున్నారు.

# నేడు జీ.వీ.ఎం.సీ స్థాయి సంఘ సమావేశం రద్దు

### జీ.వీ.ఎం.సీ కార్యదర్శి ఎం.వి.డి.ఫణి రామ్

**విశాఖ సిటి, పెన్ పవర్ సెప్టెంబర్ 3 :**
జీ.వీ.ఎం.సీ ప్రధాన కార్యాలయంలో సెప్టెంబర్ 4 వ తేదీన అనగా బుధవారం జరగవలసిన జీవీఎంసీ స్థాయి సంఘ సమావేశం రద్దు చేయడమైనదని జీవీఎంసీ కార్యదర్శి ఎం. వి. డి . పణి రామ్ పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు.వరద ముంపు సహాయక చర్యలో పాల్గొనేందు కు జీవీఎంసీ అధికారులు విజయవాడకు మంగళవారం పయనమైనందున సెప్టెంబర్ 4 వ తేది అనగా బుధవారం జీవీఎంసీ స్థాయి సంఘ సమావేశం మందిరంలో జరగవలసిన స్థాయి సంఘ సమావేశం కార్యక్రమాన్ని రద్దు చేయడమైనదని జీవీఎంసీ కార్యదర్శి తెలిపారు.


## పరవాడ ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్‌లో

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలు

### ఖాళీ స్థలాలను అద్దెకు ఇచ్చుకుంటున్న ప్లాట్ ఓనర్లు!
### ప్లాట్ నెంబర్ 85 లో అనాధికార బొగ్గు వ్యాపారం.
### చోద్యం చూస్తున్న అధికారులు.

**పరవాడ(పెన్ పవర్) సెప్టెంబర్ 3**
అనకాపల్లి జిల్లా, పరవాడ, మండలంలో ఈబోనంగి రెవెన్యూ పరిధిలో గత మూడు దశాబ్దాల క్రితం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్క్ లోని స్థలాలను ప్లాట్ ఓనర్లు నిబంధనలకు విరుద్ధంగా వేరే వ్యక్తులకు అద్దెకు ఇస్తున్నారు. లీజుకి తీసుకున్న యజమానులు చట్ట వ్యతిరేక పరిశ్రమలను ఏర్పాటు చేసి ప్రమాదాలకు కారణం అవుతున్నారు. ఇండస్ట్రియల్ పార్కులో ప్లాట్లు కొనుగోలు చేసిన ఓనర్లు రిజిస్ట్రేషన్ చేసిన పరిశ్రమ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. చర్యలు తీ స ు కో వా ల్సి న






అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. నెలవారీ మామూళ్ళు అలవాటు పడిన కొంతమంది అధికారులు అక్రమార్కులను ప్రోత్సహిస్తున్నారు. ఈ ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించి తద్వారా పారిశ్రామిక ప్రగతి సాధించి ప్రభుత్వ ఆదాయాన్ని మెరుగు పరచాలనే ఉద్దేశంతో ఏపీఐఐసీ అప్పట్లో రైతుల వద్ద సుమారు 252 ఎకరాలను భూ సేకరణ చేసి కొనుగోలు చేసింది. భూ సేకరణ చేసిన స్థలాలను 184 ప్లాట్లుగా విభజించి చిన్న మధ్య తరహా పరిశ్రమలు పెట్టాలి అనుకునే వాళ్ళకి విక్రయించారు. స్థలాలను కొనుగోలు చేసిన కొంతమంది పారిశ్రామికవేత్తలు చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేస్తే మరికొంతమంది పరిశ్రమలను ఏర్పాటు చేయకపోగా వాటిని నిబంధనకు విరుద్ధంగా వేరే వ్యక్తులకు లీజుకు కట్టబెడుతున్నారు. పరిశ్రమలను ఏర్పాటు చేయకుండా ఖాళీగా ఉన్న స్థలాలను డి నోటిఫై చేసి పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలి అనుకునే వాళ్లకు విక్రయించే అధికారం ఏపీఐఐసీ అధికారులకు ఉన్నప్పటికీ ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఇండస్ట్రియల్ పార్కులోని పరిశ్రమలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించిన ఏపీఐఐసీ నిర్వహణ నిమిత్తం ఐలాకు అప్పగించారు. గ్రామాల్లో గ్రామ పంచాయతీలు ఏ విధమైన బాధ్యతలు నిర్వహిస్తాయో ఇండస్ట్రియల్ పార్క్ లో కూడా ఐలా అలాంటి పాత్రే



పోషిస్తుంది. ఇండస్ట్రియల్ పార్క్ లో పరిశ్రమలు ఏర్పాటు చేసిన పారిశ్రామిక స్థలాలకు మాత్రమే మౌలిక వసతులు కల్పించాలి. కానీ ఖాళీ స్థలాలకు కూడా మౌలిక వసతులు కల్పించడంతో ప్లాట్ ఓనర్లు వాటిని బొగ్గు డంపింగ్ యార్డు గా మారుస్తూ చట్ట వ్యతిరేక పరిశ్రమలకు లీజుకు కట్టబెడుతూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. రోడ్ నెంబర్ 10 ప్లాట్ నెంబర్ 85లో గత కొన్ని నెలలుగా అనాధికారికంగా బొగ్గు వ్యాపారం జరుగుతున్నా పట్టించుకునే నాధుడే కురవయ్యాడు. పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి స్థలాలు పొందిన యజమానులు నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు యజమానులు ఇచ్చే నెలవారి మామూళ్లకు కక్కుర్తిపడి ప్రభుత్వ ఆదాయానికి ఉద్దేశపూర్వకంగా గండి కొడుతున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ప్రమాదకరమైన అనాధికార బొగ్గు యార్డులను నెలకొల్పుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. .అలాంటి అనాధికార వ్యాపారాల పట్ల పోలీస్ శాఖ సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. చట్ట వ్యతిరేక పరిశ్రమలపై నిఘా పెట్టవలసిన పోలీస్ శాఖ మామూళ్ల మత్తులో జోగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏపీఐఐసీ ,ఐలా అధికారులు చట్ట వ్యతిరేక పరిశ్రమల





విషయంలో ఉదాసీనంగా వ్యవహరించినా పర్వాలేదు గాని పోలీస్ శాఖ మాత్రం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పట్టపగలు యదేచ్చగా లారీలతో బొగ్గును తరలిస్తున్నా పట్టించుకున్న నాధుడు కొరవ-య్యాడు.ఇంత జరుగుతున్న అటు నిఘా సంస్థలు గాని ఇటు ఏపీఐఐసి, పోలీస్ శాఖలు గాని చర్యలు తీసుకోకపోవడం కొసమెరుపు.ఇప్పటికైనా ఏపీఐఐసీ ఉన్నతాధికారులు పరవాడ ఇండస్ట్రియల్ పార్క్లో చట్ట వ్యతిరేకంగా నిర్వహిస్తున్న వ్యాపార సంస్థల పై చర్యలు తీసుకొని, ఖాళీగా ఉన్న స్థలాలను స్వాధీనం చేసుకొని వాటి స్థానంలో పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సాధారణ పరిస్థితులు వచ్చే వరకూ ప్రతి ఒక్కరూ సహాయాన్ని అందించండి

### ప్రభుత్వం అండగా ఉంటుంది,హోంమంత్రి వంగలపూడి అనిత -ఆకలి, దప్పులు లేకుండా అందరినీ ఆదుకుంటాం
### చంద్రబాబు ముందుచూపు, అనుభవంతో ప్రాణ నష్టం నివారించగలిగాం
### భవానీపురం వరద ప్రాంతంలో ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ హోంమంత్రి ఆహారం పంపిణీ





**పాయకరావుపేట సెప్టెంబర్,4**

వర్షాభావ స్థితిగతుల నుంచి సాధారణ పరిస్థితులకు చేరే వరకూ స్వచ్ఛంద సంస్థలు ప్రజలు అందరూ సహాయం అందించాలని అలాగే ప్రభుత్వం వరద బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఆకలిదప్పులకు ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని ఆమె స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం నుంచే భవనీపురం లలితానగర్ ప్రాంతంలో ముంపు ప్రాంతంలోని ప్రజలకు ఆహార పొట్లాలు, నీరు పంపిణీ చేశారు. మోకాళ్లలోతు పైన ఇంకా నీరు నిలిచి ఉండడంతో ట్రాక్టర్ పైన ప్రయాణం చేస్తే ఆ కాలనీ వాసులకు ఆహారం పంచారు. చిన్నారులు, మహిళలు, ప్రత్యేక ఇబ్బందికర పరిస్థితులున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు ముందుచూపు, అనుభవంతో ప్రాణ నష్టం లేకుండా బయటపడగలిగామన్నారు. నీరు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా ఆహారం అందించడంపైన ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఆమెతో పాటు గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేలుఇవ్వాలి




**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 3**

రోజు లో పూర్తి కాలం గా పనిచేసే ఆశా, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ లకు నెలవారీ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఇతర సౌకర్యాలను కల్పించాలని మండల కేంద్రం లో ఆశా మరియు కమ్యూనిటీ వర్కర్స్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పి హెచ్ సి ఎదుట మంగళ వారం సిఐటియూనాయకులు అప్పలనాయుడు, సూరిబాబు ల ఆధ్వ ర్యంలో ఆశా,కమ్యూనిటీ వర్కర్స్ ధర్నా చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని సంబంధిత పిహెచ్సి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆశా వర్కర్స్ నాయకులు అమూరు దేవుడమ్మ, మడపల సావిత్రి, రత్నకుమారి, సరోజినీ సెగ్గే నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగాఉన్న "ఆర్.బి.కే" భవనంపై కాంట్రాక్టర్ అవాస్తవాలు..!

### యు.చీడిపాలెం "ఆర్.బి.కె" బిల్డింగ్ పై సర్పంచ్ స్పందన



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 3**

అసంపూర్తిగా ఉన్న భవనానికి సంబంధించి, తనకు బిల్లులు మంజూరు చేయలేదంటూ కాంట్రాక్టర్ కనిగిరి రాజబాబు అధికారులను తప్పు పట్టడం హాస్యాస్పదంగా ఉందని యు. చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్ అన్నారు. తమ పంచాయతీలోని ఆర్.బి.కే భవనం పూర్తయినప్పటికీ తనకు బిల్లులు మంజూరు చేయలేదంటూ కాంట్రాక్టర్ రాజబాబు పత్రికా ముఖంగా ఆవేదన వ్యక్తం చేయడంపై సర్పంచ్ ఇలా స్పందించారు. ఈ భవనానికి సంబంధించి ఉపాధి పథకం ద్వారా రూ. 20 లక్షల నిధులు మంజూరవగా, కాంట్రాక్టర్ రాజబాబుకు ఇప్పటికే రూ. 14.33 లక్షలు చెల్లించినప్పటికీ, భవన నిర్మాణం అసంపూర్తిగానే ఉందని, నిర్మాణం పూర్తి చేసి తమకు అప్పగిస్తే మిగతా నిధులు మంజూరు చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు సిద్ధంగా ఉన్నారని సర్పంచ్ దడాల రమేష్ అన్నారు. భవన నిర్మాణం పూర్తి చేయకుండా ఇంజనీరింగ్ అధికారులపై నెపం నెట్టడం విడ్డూరంగా ఉందని సర్పంచ్ రమేష్ అభిప్రాయపడ్డారు.

# పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

### పౌష్టికాహార మాసోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ -ఐసిడిఎస్ సిడిపిఓ ఏ. లక్ష్మీదేవి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 3**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో మండల ప్రాథమిక ఆసుపత్రి వైద్యులతో కలిసి అంగన్వాడి ఐసిడిఎస్ సిడిపిఓ అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా కార్యకర్తలతో కలిసి పౌష్టికాహార మాసోత్సవం సందర్భంగా పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ డిపిఓ ఏ.లక్ష్మీదేవి మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారం తోసుకోక పోవటం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమౌతాయి. ప్రధానంగా చిన్నారులు, గర్భిణులు,బాలింతల్లో పోషకాహార లోపం అధికంగా కనిపిస్తోంది.దీని వల్ల మానసిక,శారీరక సమస్యలతోపాటు, రక్తహీనతల లోపం వంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వాలు పోషకాహారాన్ని ఉచితంగా అందించే కార్యక్రమాలను చేపడుతున్నాయి.ప్రతి ఏటా సెప్టెంబరు 1 నుండి 30వ తేది వరకు పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహిస్తున్నారు అని అన్నారు.పోషకాహారం తీసుకోకపోవటం వల్ల చిన్నారుల్లో ఎదుగుదల లోపం,బరువు లేకపోవటం వంటి సమస్యలు ఉత్పన్నమౌతాయి. గర్భిణులలో పిండం సరిగా ఎదగకపోవటం,పుట్టబోయే బిడ్డ మానసిక స్థితిపై ప్రభావం వంటి సమస్యలు తలెత్తుతాయి.ప్రాథమిక దశలోనే పోషకాహార లోపాన్ని గుర్తించి దాని నివారణకు చర్యలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం పోషకాహార లోప నివారణకు సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రారంభించింది. చిన్నారులకోసం బాలా మృతం కార్యక్రమం చేపట్టింది.అంగన్ వాడీ కేంద్రాల ద్వారా దీనిని అమలు చేస్తోంది.సంపూర్ణ పోషణలో పిల్లలకు, గర్భిణులకు కందిపప్పు, బియ్యం,గుడ్లు అందేస్తుండగా, బాలింతలకు,గర్భిణులకు ప్రత్యేక కిట్లు అందిస్తారు.ఈ కిట్లలో రాగి పిండి, జొన్న పిండి,అటుకులు,చిక్కీ,బెల్లం, ఖర్జూరాలు,అటుకులు ఉంటాయి.పౌష్టికాహారం విషయంలో ఏమాత్రం



అశ్రద్ధ చేసినా ఆనారోగ్యాలను కొనితెచ్చుకోవాల్సి వస్తుంది. శరీరానికి కావాల్సిన శక్తి, ఎదుగుదల,పునరుత్పత్తి జీవక్రియలకు పోషకాలు తప్పనిసరి.ఆహారంలో స్థూల పోషకాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలి. సూక్ష్మ పోషకాలను కొద్ది మొత్తంలో తీసుకుంటే సరిపోతుంది.పిండి పదార్థాలు, మాంసకృత్తులు,కొవ్వులు శరీరానికి అవసరమౌతాయి.ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాలకు సంబంధించి బ్రౌన్ రైస్, కందిపప్పు,పెసరపప్పు, పచ్చిశనగపప్పు,రాజ్మా, శనగలు, కొర్రలు,సామలు, అరికెలు,ఊదలు,రాగులు, బార్లీ, పచ్చిబఠాణీలు,ఓట్స్, క్వినోవా,బ్లాక్ రైస్ వంటి వాటిని తీసుకుంటే శరీరానికి అవసరమైన పోషకాలు బాగా అందుతాయి.గోధుమ పిండి, రాగుల పిండి,జొన్న పిండి, సోయా పిండి,కొబ్బరి వంటి వాటితో తయారు చేసిన ఆహార పదార్థాలు తినటం మంచిది.గుమ్మడి గింజలు, పుచ్చ గింజలు,ఖర్భూజా గింజలు,అవిశె గింజలు,సబ్జా గింజలు,చియా గింజలు, వంటి వాటిని తీసుకుంటే శరీరానికి అవసరమైన ప్రొటీన్స్,మినరల్స్ లభిస్తాయి అని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులతో పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్లు మోహిని, వలసమ్మ, రామలక్ష్మి, అంగన్వాడి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై తప్పుడు ప్రకటనలు అభివృద్ధికి ఆటంకం

### టిడిపి మండల సహాయ కార్యదర్శి బంటు లక్ష్మణ్

**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 3**



అధికారులపై అనవసర ఆరోపణలు చేయడం, అసత్య ప్రసారాలకు దిగడం అభివృద్ధికి ఆటంకమని టిడిపి మండల సహాయ కార్యదర్శి బంటు లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు. చేసిన పనులకు సంబంధించి బిల్లులు ఇవ్వకుండా మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ ఉద్దేశ్యపూర్వకంగా తనను ఇబ్బంది పెడుతున్నారంటూ కాంట్రాక్టర్ కనిగిరి రాజబాబు ఆరోపిం చడంపై బంటు లక్ష్మణ్ ఇలా స్పందించారు. చేసిన పని ఉంటే అధికారులకు చూపిస్తే బిల్లులు తప్పకుండా అవుతాయని, ఒకవేళ అధికారులు ఇబ్బంది పెడితే మండల నాయకుల దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అంతే తప్ప అసత్య ప్రచారాలు చేయడం వల్ల ప్రయోజనం లేదని బంటు లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు. అధికారులపై నాయకులు, కాంట్రాక్టర్లు ఆరోపణలకు దిగితే అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన అన్నారు.

# వరద సహాయక చర్యలు

### జీ.వీ.ఎం.సీ బృందం విజయవాడకు పయనం.
### జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి.సంపత్ కుమార్ .





**విశాఖ సిటీ,పెన్ పవర్, సెప్టెంబర్ 3**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరద సహాయక చర్యలలో పాల్గొనేందుకు జీవీఎంసీ బృందం విజయవాడకు తనతోపాటూ ప్రయాణించడం జరిగినదని జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి.సంపత్ కుమార్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వరద సహాయక చర్యలలో పాల్గొనేందుకు జీవీఎంసీ కమిషనర్ తో పాటు అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ పయనం అయ్యామని ఆయన తెలిపారు. అలాగే సహాయక చర్యలలో పాల్గొనేందుకు జీవీఎంసీ నుండి పర్యవేక్షక ఇంజినీరు, ముగ్గురు కార్యనిర్వాహక ఇంజినీ ర్లు, ముగ్గురు ఉపకార్య నిర్వహక ఇంజినీర్లు, 8 మంది సహాయక ఇంజినీర్లు తో కూడిన బృందం, 07 తాగునీటి ట్యాంకర్ లారీలు, నీటి పంపింగ్ మిషనరీ తో పాటు వెళ్లడం జరిగినద ని, అలాగే ఇద్దరు సహాయక వైద్యాధికారులు, 16 మంది శానిటరీ ఇన్స్పెక్టర్లు, విధులకు కావా ల్సిన పరికరాలు, రెయిన్ కోట్లు, పనిముట్లతో 1400 మంది పారిశుద్ధ్య కార్మికులు, 29 బస్సుల్లో విజయవాడకు ప్రయాణించడం జరిగినదని కమీషనరు తెలిపారు.

# జాతి మీద ప్రేమాభిమానం లేదు:ఆదివాసి పార్టీ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ సెప్టెంబర్ 3**



కొంతమందికి ఆదివాసి జాతి మీద కానీ,జాతి కోసం హక్కులు, చట్టాలు సాధించిన వీరుల మీద కానీ ప్రేమాభిమానం లేదని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీ నాయకులమని బూర్జవ,మిని బూర్జవ, ఆదివాసేతర పార్టీలలో ఉండే ఆదివాసీ నాయకులు తమ పార్టీల అధినేతలు,పెద్ద నాయకుల పుట్టినరోజులు, జయంతులు,వర్ధంతులు అభిమానంతో జరుపుతున్నారు.తప్పేమిలేదు,కానీ తమ ఆదివాసి జాతి కోసం ప్రాణ త్యాగాలు చేసి హక్కులు, చట్టాలు సాధించిన యోధుల జయంతులు, వర్ధంతులలో ఎవరైతే బూర్జవ,మిని భూర్జవ,ఆదివాసేతర పార్టీలలో ఉన్న ఆదివాసీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అని చెప్పుకొనేవారు ఎందుకు పాల్గొనడం లేదు.మీ అభిమాన నాయకులు మీ జాతికి మించినవారా,మీ జాతి లేకపోతే మీరు లేరన్న విషయాన్ని గుర్తుపెట్టుకొండి. మీరు ఈ రోజు ఆదివాసి నాయకులుగా ఎంతో కొంత గుర్తింపు వచ్చిందంటే ఈ ప్రాంతంలో పుట్టి,పెరిగి,మీ జాతి ప్రజలతో ఉండటం వల్ల మీరు నాయకులయ్యారు. మీరు ఈ ప్రాంతం వదిలి మైదాన ప్రాంతంలోకి వెళ్లి నాయకులవ్వగలరా,మీరు నాయకులుగా ఎదగడానికి కారణమైన హక్కులు చట్టాలు కోసం ప్రాణ త్యాగాలు చేసిన తిల్క మాంఝీ, బిర్సాముండా, కొమరం భీమ్ గాం గంటలదొర,గాం మల్లుదొర ఇలా ఎంతోమంది ఆదివాసీ వీరుల త్యాగాల ఫలితమే, అది మర్చిపోయి ఆ వీరుల వర్ధంతిలో గానీ, జయంతులు చేయడంలో గానీ, పాల్గొనడం గానీ లేదు.ఈ విషయాన్ని అన్ని పార్టీలలో ఉన్న ఆదివాసి నాయకులు గుర్తుపెట్టుకోవాలి,లేదంటే భవిష్యత్తులో మీ జయంతులు, వర్ధంతులు జరిపేవారుండరు. భవిష్యత్తులో ఆదివాసి హక్కుల కోసం చట్టాల కోసం ప్రాణత్యాగం చేసిన నాయకుల వర్ధంతులు, జయంతులు జరపడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడుదాం- సిఐటియు




**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

నరేంద్ర మోడీ ప్రభుత్వం అను సరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాల ద్వారా తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటీయు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ అఖిలభారత కౌన్సిల్ సమావేశాల సందర్భంగా మంగళవారం సరస్వతి పార్క్ నుంచి ప్రారంభమైన కార్మిక ప్రదర్శనకు సిఐటియు విశాఖ జిల్లా కమిటీ తరఫున దాబా గార్డెన్స్ బాటా షోరూం వద్ద పువ్వులు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెడుతుందని విమర్శించారు. అదే సందర్భంలో యాజమాన్యాలకు లాభాలు చేకూర్చే విధంగా కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులకు నష్టం చేయడానికి పూనుకుందన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించకుండా ప్రైవేటు పరం చేయడానికి పూనుకుందని అన్నారు. గత 1300 రోజుల నుంచి విశాఖపట్నంలో మరియు రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాలకు అతీతంగా అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటం చేయడం వలన ఇప్పటివరకు ఒక్క శాతాన్ని కూడా ప్రైవేటీకరణ చేయలేకపోయింది అన్నారు. ఇదే ఐకమత్యంతో పట్టుదలతో భవిష్యత్తులో కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని, ఐక్య పోరాటాలకు సిఐటియు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఐక్య పోరాటాల ద్వారానే ఈ ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పిగొట్టగలమన్నారు. ఈ సందర్భంగా కార్మిక ఐక్యత వర్ధిల్లాలని, ఐక్య పోరాటాల వర్ధిల్లాలని, ప్రైవేటీకరణ విధానాలు నశించాలని, లేబర్ కోర్స్ రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి జగన్, జోతేశ్వరరావు,పి. మణి,రాజు, సుబ్బారావు, కృష్ణ,తులసేరాం, అప్పలరాజు, పోలేశ్వరావు, నూకరాజు,నాయుడు, అనిల్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# క్రిమి సంహారక మందులు వినియోగిస్తే చర్యలు తప్పవు

### ఆహార భద్రత అధికారి జి.వి.అప్పారావు



**విశాఖ తూర్పు పెన్ పవర్, సెప్టెంబర్ 03**

జిల్లాలో విక్రయిస్తున్న పండ్లు,ఆకు కూరలు, కూరగాయలలో మోతాదుకు మించి క్రిమి సంహారక మందులను వాడి నట్లు నిర్ధారణ అయితే ఏడేళ్లు జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించబడు తుందని ఆహార భద్రత అధికారి జి.వి.అప్పారావు విక్రయకేంద్రాల యజమానులను హెచ్చరించారు. ఆహార పరిరక్షణ మరియు ప్రమాణాల చట్టం 2006 లోని సెక్షన్ 59 ప్రకారం ఈ చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళ వారం ఆయన ఒక ప్రకటన జారీచేసారు. విశాఖ సిటీ పరిధిలోని రైతుబజార్లు, ప్యూర్ ఓ నాచురల్, రిలయన్స్, స్పెన్సర్స్, మోర్ తదితర సూపర్ మార్కెట్లలో విక్రయిస్తున్న కూరగాయలు, ఆకుకూరలు, పండ్లలో విచ్చలవిడిగా పురుగుల మందులను జల్లుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. జాతీయ ఆహార పరిరక్షణ మరియు ప్రమాణాల సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం పై తెలిపిన సూపర్ బజార్లలో ఆకస్మిక తనిఖీ చేసి 34 శాంపిళ్లను ఫుడ్ ల్యాబ్ కి పంపినట్లు చెప్పారు.ల్యాబ్ రిపోర్టులో క్రిమి సంహారక మందులను వాడినట్లు నిర్ధారణ అయితే జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించడం జరుగుతోందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. విక్రయదారులు కొనుగోలు చేసిన కూరగాయలు, ఆకు కూరలు, పండ్లను నీటితో శుభ్రపరచిన పిదప వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.

## పర్యావరణ హితంగా జీవించుదాం

**మట్టితో చేసిన గణపతిని పూజించి**

**ఎకో వైజాగ్ ను విజయవంతం చేద్దాం**

**జలవనరుల పరిరక్షణకు కృషి చేద్దాం.**

**జెవి రత్నం. వ్యవస్థాపక కార్యదర్శి.గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ**






**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

పర్యావరణ హితంగా జీవించుదాం, మట్టితో చేసిన గణపతిని పూజించుదాం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం. మంగళవారం ఉదయం ఆళ్వార్ దాస్ ఎడ్యుకేషనల్ కాంప్లెక్స్ లోని ఎంవిపి లా కాలేజీ, సిమ్స్, సిఎం టి విద్యా సంస్థల్లో మట్టి వినాయక ప్రతిమలు తయారు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.జి విఎంసి కమిషనర్ సంపత్ కుమార్ ఆదేశానుసారం నగరంలోని 30 విద్యా సంస్థల్లో మట్టి వినాయక ప్రతిమలు విద్యార్థులతో తయారు చేసిన అనంతరం అవగాహన కల్పించామన్నారు. రాబోయే వినాయక చవితికి మట్టి గణపతి బొమ్మ లు పూజించుదాం అని పిలుపునిచ్చారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్లాస్టిక్ తో ను, రసాయనాలతో, భారీ లోహాల రంగులతో ఉన్న గణపతి బొమ్మలు వాడకం హానికరమని,మన వాతావరణాన్ని కలుషితం చేస్తాయని పేర్కొన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని మట్టి తో ఉన్న గణపతి బొమ్మలు పూజించాలని హితవు పలికారు. జలవనరులను కాపాడుకోవాలి అని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆళ్వార్ దాస్ ఎడ్యుకేషనల్ కాంప్లెక్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికా దాస్, ఎన్ వి పి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అలోక్ చంద్రుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూపం,సిఎంటి బిజినెస్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ అర్చన, ఎస్ ఐ ఎం ఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లారెన్స్, డైరెక్టర్ డాక్టర్ సాయిప్రసాంత్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ కోఆర్డినేటర్లు జెనపరెడ్డి రవితేజ, ఐ కృష్ణ కుమారి, జి ఎన్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రపాలెం పిహెచ్సిలో శ్రమదానం...!

**పి.హెచ్.సి లో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్ల శ్రమదానం**



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్3**

ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా, తమ పరిసరాలను తామే శుభ్రం చేసుకోవాలన్న ఉద్దేశంతో శ్రమదానంతో మొక్కలు నాటి, తుప్పలు పీకిన సంఘటన ఇది. మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం పి హెచ్ సి ఆవరణలో తుప్పలు ఏపుగా పెరిగిపోయి అపరిశుభ్రంగా ఉండడంతో స్పందించిన వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు మంగళవారం తుప్పలను పీకేసి, మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్, పీహెచ్ఎన్ భవాని, హెచ్. వి. భూలోకం, హెచ్.వి. పి. లక్ష్మి, పలువురు ఎమ్మెల్ హెచ్పి లు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఆర్డబ్ల్యూసి అధికారుల నిర్లక్ష్యం

**నెల రోజులుగా పైప్ లైన్ కట్ అయినా పట్టించుకోని దుస్థితి**

**అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాగభూషణం**

**చింతపల్లి సెప్టెంబర్ 3 పెన్ పవర్**

చింతపల్లి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై వున్న మంచినీటి పైపులైను, నేషనల్ హైవే వరకు జరుగుతు ఉండడంతో ఈ పైప్ లైన్ కట్ చేయడం జరిగింది ఈచింతపల్లి మండలం కేంద్రంలో ఉన్న ఆర్డబ్ల్యూఎస్ సిబ్బందికి తెలియజేసి నెల రోజులైనా సరే సదరు డిపార్ట్మెంట్ పట్టించుకోని పరిస్థితి గత వారం రోజుల క్రితం చింతపల్లి గ్రామసభలో నీటి కష్టాలను సదరు ఎంపీడీవో గారికి విన్నవించిన పట్టించుకోలేని దుస్థితిలో ఉన్నది కనుక నేటి వరకు ఈ మంచినీటి పైపు సరి చేయలేదు అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం ఆవేదన వ్యక్తం చేశాడు, అధికారులు, నిమ్మకు నీరు ఎత్తినట్లు, వ్యవహరిస్తున్నారని ఆరోపించారు, ఇప్పటికైనా ఆర్డబ్ల్యూసి వారు స్పందించి సరి చేయగలరని కోరుచున్నారు.





# పంచాయతీల విలీనం పై సమావేశం

**జీ.వీ.ఎం.సీ లో కి 64 పంచాయతీలు**

**ప్రస్తుత పన్నులే మరో పదేళ్లు ఉండేలా ప్రతిపాదన**

**భోగాపురం ఎయిర్ పోర్టుతో శరవేగంగా అభివృద్ధి**

**గ్రామీణ ప్రాంత ముఖ్య నేతలతో భీమిలి ఎమ్మెల్యే గంటా**





**విశాఖ సిటీ, పెన్ పవర్ సెప్టెంబర్ 3**

నగరాన్ని ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలు జీవీఎంసీలో విలీనం కావడం వల్ల త్వరితగతిన అభివృద్ధి చెందడానికి అవకాశముంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ప్రస్తుతమున్న పన్నులే పదేళ్ల పాటు కొనసాగిం చేలా చూడాలని ప్రతిపాదిస్తామని ఆయన పేర్కొన్నారు. జీవీఎంసీలోని భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాల విలీన ప్రతిపాదనపై భీమిలిలోని క్యాంప్ కార్యాల యంలో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో గంటా మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతాలన్నీ శరవేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అందులో భాగంగానే భీమిలిలోని మూడు ప్రధాన రోడ్లను కూడా విస్తరిస్తున్నామన్నారు. జీవీఎంసీ చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాల పట్టణీకరణ అత్యావశ్యకమని అభిప్రాయపడ్డారు. విలీనం తర్వాత భూముల విలువలు కూడా పెరుగుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లను ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలను ఆయా కార్పొరేషన్లలో విలీనం చేయాలన్నది ప్రభుత్వ విధాన నిర్ణయమని, ఇది ఒక్క జీవీఎంసీకే పరిమితం కాదని వివరించారు. ఈ ప్రక్రియ సామరస్యంగా పూర్తి కావాలన్నది తన అభిమతమని, అందుకే స్థానిక నాయకుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే ప్రభుత్వం తరపున అధికారిక నిర్ణయం వెలువరించాలని మున్సిపల్ మంత్రి పి.నారాయణకు సూచించానని చెప్పారు. భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విడివిడిగా సమావేశమై అభిప్రాయాలను తెలుసుకున్నారు. జీవీఎంసీలో విలీనానికి వీరంతా సూత్రప్రాయంగా అంగీకరించారు. అయితే జీవీఎంసీలో విలీనమైతే ఎన్.ఆర్. జి.ఎస్. పథకం వర్తించదని, దాని వల్ల పనులు చేసుకుని బతికే వాళ్లు ఆర్థికంగా ఇబ్బంది పడతారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. విలీన ప్రతిపాదనతో ఆనందపురంలోని 26 పంచాయతీలు, పద్మనాభంలోని 22 పంచాయతీలు, భీమిలి రూరల్ లోని 16 పంచాయతీలు జీవీఎంసీలో భాగం కానున్నాయి. కార్యక్రమంలో కూటమి నాయకులు కె.రామానాయుడు, శాఖారి శ్రీనివాస్, గాడు వెంకటప్పడు, డి.ఎ.ఎన్.రాజు, గంటా నూకరాజు, దాము, గోపీరాజు, నాగు, శ్రీనివాస్, బి.ఆర్.బి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**కూడా సురేష్ కుమార్ సోషల్ మీడియాలో పెట్టిన**

# పోస్ట్ కు క్షమాపణ చెప్పి తీరాలి

**జనసేన పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక సభ్యుడు గొర్లె వీర వెంకట్**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 03**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం రోజున వైసిపి నాయకుడు కూడా సురేష్ కుమార్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అభ్యంతర కరంగా ఉందని, దీనిపై ఉప ముఖ్యమంత్రి కి, జనసేన పార్టీ నాయకులకు కూడా సురేష్ కుమార్ క్షమాపణ చెప్పాలని అరుకు పార్లమెంట్ జనసేన పార్టీ కార్యనిర్వాహక సభ్యులు గొర్లె వీర వెంకట్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ..గూడెం కొత్త వీధి జనసేన పార్టీ నుండి మీకు ఒక సూటి ప్రశ్న..... వయసు పరంగా గాని లేదా రాజకీయ అనుభవం పరంగా గాని మీకు ఉన్నంత జ్ఞానం మాకు లేకపోవచ్చు.వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే పార్టీలకతీతంగా అందరూ ఇష్టపడతారు.అందరూ గౌరవిస్తారు.అలాంటి వ్యక్తిని కోల్పోయినందుకు మేము కూడా చాలా బాధపడ్డాం. ఆ రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చీకటి మయం లోకి పోయింది. మీలాంటి వాళ్లతో పాటు మేము కూడా చాలా బాధపడ్డాము. కానీ అదే సెప్టెంబర్ రెండవ తారీకు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు. అలాగే అదే తారీఖున చాలామంది పుడుతుంటారు. అంటే మీ ఉద్దేశంలో సెప్టెంబర్ తారీఖున పుట్టిన వాళ్లందరూ మూర్ఖులా? మీ భాషలో మీరు వాడిన పదంలో దరిద్రుల దానికి మీరు క్షుణ్ణంగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీపై ఉంది అని డిమాండ్ చేశారు.సరే మీరు పవన్ కళ్యాణ్ పేరు ప్రస్తావించలేదు అంటే ఎవరిని ఉద్దేశించి అన్నారు.సెప్టెంబర్ రెండో తారీఖున పుట్టిన వాళ్ళందరూ దరిద్రులా ? దానికి మీరు సమాధానం సమాజానికి జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు మీరు చెప్పాల్సిందే అని అన్నారు.. కూడా సురేష్ కుమార్ కి జనసైనికుల తరుపున సూటి ప్రశ్న? మీరు అభిమానించే దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డిపై మాకు గౌరవం ఉంది.కానీ మీరు ప్రయోగించిన పద ప్రయోగం "భావదరిద్రుడు" అన్నారు. అదే రోజున మా అధినేత పుట్టిన రోజు. మీరు విషయాన్ని పక్కదోవ పట్టించేలా చేయడానికి సిద్ధహస్తులు ఈ విషయంపై ప్రజా సంఘాలు,పాత్రికేయ,ఎలక్ట్రాన్, సోషల్ మీడియా మిత్రుల సమక్షంలో బహిరంగ చర్చకు రావలనుకుంటే మేము సిద్ధంగా వున్నాం. మీరు సిద్ధమైతే రాగలరు కానీ ఇలా ఇతరుల మనోభావాలను కించపరిచేలా పోస్టు చేస్తూ విద్వేషాలు రెచ్చగొట్టడం ఎంతవరకు సమంజసం? అయిన రాజకీయ పరిపక్వత గలా ప్రతి ఒక్కరికీ మీరు పోస్ట్ చేసిన పోస్ట్ లో అంతార్థం ఏమిటో అందరికీ తెలుసు అని అన్నారు. ఈ విషయమై వైసిపి నాయకులు కూడా సురేష్ కుమార్ క్షమాపణ చెప్పి తీరాలని డిమాండ్ చేశారు.

# పరార్ అవ్వాల్సిన దుస్థితి నాకు లేదు

**జనసైనికులు పద్ధతిగా వ్యవహరించాలని హితవు**

**రాష్ట్ర ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి కూడా సురేష్ కుమార్**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,సెప్టెంబర్ 3**



రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరిం చుకొని ఆయనను నేను కీర్తిస్తూ జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ ను కించపరుస్తూ మాట్లాడానని లేనిపోని ఆరోపణలు చేస్తూ నేను లేని సమయంలో చూసి మా ఇంటిని ముట్టడించి భయభ్రాంతులకు గురిచేసి ఆందోళన చేసిన వ్యక్తుల పట్ల తక్షణమే చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి కూడా సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనను గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన మాట వాస్తవమేనని అయితే అందులో జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ ను ఎక్కడ కించపరిచి మాట్లాడను నాకు అర్థం కావటం లేదని అన్నారు. సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ ప్రస్తావన కానీ ఆయన పేరు కానీ ఎక్కడ రాయలేదని అది అర్థం కాని జనసైనికులు సుమారు 100 నుండి 150 మంది మా ఇంటి పైకి దండయాత్ర మాదిరిగా రావటానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం అందించిన భావ ప్రకటన స్వేచ్ఛను హరించే విధంగా జన సైనికులు అవగాహన రహిత్యంతో అనాలోచితంగా శాంతి భద్రతలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించటం, గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్న చందంగా ఉందన్నారు. పరారీ అవ్వాల్సిన దుస్థితి నాకు లేదు అని నా వ్యక్తిగత పనుల నిమిత్తం గత 15 రోజులుగా విశాఖపట్నంలో ఉన్నానన్నారు.అయితే జన సైనికులు వస్తున్నారని తెలిసి నేను పరారీ అయ్యానని దుష్ప్రచారం చేయటం పట్ల వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. మీ ఆవేశం, అనాలోచిత చేష్టలు మీకు మీరుగా చేసుకోండి తప్ప ఒక లక్ష్యంతో రాజకీయాలలో ఉన్న మాలాంటి వారిపై ప్రయోగించవద్దని పద్ధతిగా వ్యవహరించాలని హితవు పలికారు. సోషల్ మీడియాలో నేను పెట్టిన పోస్ట్ ఏమిటి. మీరు స్పందించిన తీరు ఏమిటి అంటే ఏమి రాసాను కూడా అర్థం చేసుకోలేని పరిస్థితుల్లో ఉండి రాజకీయాలంటూ చట్టాలను మీ చేతుల్లోకి తీసుకోవటం మంచి పద్ధతి కాదన్నారు.

# అక్రమ కట్టడాలపై చర్యలకు డిమాండ్

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్ సెప్టెంబర్ 3**

గిరిజన గ్రామాల్లో అక్రమ కటట్టడాలపై చర్యలు తీసుకోవాలని గిరిజనులు ఆందోళన చేశారు. తెదేపా, భాజపా, జనసేనతోపాటు ఆదివాసీ జేఏసీ, గిరిజన సంఘం,వామపక్షపార్టీల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం జీకేవీధి తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. మండల కేంద్రంలో గిరిజనేతరులు అక్రమ కట్టడాలు చేపడుతున్నారని తెలిపారు.గిరిజన చట్టాలు అమలులో ఉన్నా వాటిని విస్మరించి కట్టడాలు చేపట్టడం బాధాకరమన్నారు. అధికారులు ఇప్పటికైనా అక్రమకట్టడాలపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దేవరాపల్లి సర్పంచి బుజ్జిబాబు,ఎంపీటీసీ రాజేశ్వరి, సీపీఎం మండల అధ్యక్షుడు అంపురంగి బుజ్జిబాబు, కూటమి నాయకులు బలరాం, చిరంజీవి, రామచంద్రుడు, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహార మహోత్సవాలను జయప్రదం చేయండి

**ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ రామలక్ష్మి**






**చింతపల్లి సెప్టెంబర్ 3 పెన్ పవర్ :-**

సెప్టెంబర్ 1 నుండి 30వ తారీకు వరకు జరుపబడుతున్న పౌష్టికాహార మాసోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం పెద్ద బరడ పంచాయతీలోని సిరిపురం, కృష్ణాపురం గ్రామాల్లో పౌష్టికాహారం మాసోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని స్థానిక ఐసిడిఎస్ ఏసీడీపీఓ రామలక్ష్మి అన్నారు. పర్యవేక్షకురాండ్రు లు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ మహిళా పోలీసు లతో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పౌష్టికాహార మహోత్సవ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కే.జీ.హెచ్.వైద్యులు సహితం హడల్ మహిళ కడుపులో ఎముకల గూడు కలకలం





**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 3 :**

అనకాపల్లి జిల్లా కు చెందన 27 వివాహిత విపరీతంగా కడుపు నొప్పి రావడంతో కే.జీ.హెచ్ లో చేరిన యువతి,వెంటనే గైనకాలజిస్ట్ డాక్టర్ వాణి అల్ట్రా సౌండ్ స్కాన్ కడుపు లో కణితి వంటిది ఏమైనా ఉందని మొదటిగా భావించా రు.ఆ స్కాన్ లో ఎటువంటి రిపోర్ట్ రాకపోవ డంతో ఎమ్మారై స్కాన్ చేయడంతో కే.జీ.హెచ్ వైద్యులు హడల్ పోయారు.24 వారాల శిశువు ఎముకల గూడు ఉన్నట్లు గుర్తించారు.దీనితో అత్యవసరంగా ఆమెకు ఆపరేషన్ చేసి ఎము కల గూడును బయటకు తీశారు. ప్రస్తుతం ఇప్పుడు బాధితురాలు కొలుకుంటుం దని కే.జీ.హెచ్ సూపర్డెంట్ డాక్టర్ శివానంద్ తెలిపారు.

# ఏడుగురు సిడిపిఓలకు షోకాజ్ నోటీసులు

## డెంగ్యు మృతుల పట్ల కలెక్టర్ సీరియస్- చర్యలకు సిద్ధం -జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ దినేష్ కుమార్





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,సెప్టెంబర్ 03**

ఇటీవల డెంగ్యు తో ఇద్దరు మృతి చెందడం పట్ల జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సీరియస్ అయ్యారు. మంగళవారం కలెక్టరేట్ నుండి ఐటిడిఎ పిఒలు,జిల్లా అధికారులు,ఎంపిడిఓలు, తహసిల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో డెంగ్యు,మలేరియా వ్యాధుల నివారణకు సంబంధించిన సమీక్షలో రాజవొమ్మంగి సి.హెచ్.సి,పాడేరు జిజీహెచ్ ఫరిధిలో డెంగ్యు తో ఇద్దరు మృతి చెందినట్లు తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ ను పాడేరు మృతి పై వారి కుటుంభ సభ్యులు,ఆసుపత్రి సిబ్బందితో విచారణ జరిపి నివేదిక అందజేయాలని దాని ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా రాజవొమ్మంగి మృతి పట్ల రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ను విచారణ జరిపి నివేదిక అందజేయాలని ఆదేశించారు.ఐసిడిఎస్ సమీక్షలో పిల్లల వయసు, బరువు,ఎత్తులకు సంబంధించి అందించిన డాటాలో తప్పులు ఉండటంపై హుకుంపేట సిడిపిఓ సమాధానాలపై ఆగ్రహం వ్యక్తపరిచిన కలెక్టర్ తప్పుడు నివేదికలు ఇచ్చిన అనంతగిరి,అరకు, డుంబ్రిగుడ,హుకుంపేట, పెదబయలు,గూడెం కొత్తవీధి,జి.మాడుగుల సిడిపిఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని పిడి సూర్యలక్ష్మిని ఆదేశించారు.పౌష్టికాహార పునరావాస కేంద్రాలలో అత్యదిక మొత్తాలకు బిల్లులు పెడుతున్న నేపథ్యంలో ఇక నుండి బిల్లులపై ఐసిడిఎస్ పిడి కౌంటర్ సంతకం ఉండాల్సిందేనని స్పష్టం చేసారు.అంగన్వాడీలు రెండు రోజులకొక సారి తప్పనిసరిగా గృహ సందర్శన చేయాలని, గ్రామాలలో జరిగే బాల్య వివాహాలు,అనారోగ్య భాధితుల వివరాలు, పిల్లల వయసు, బరువు,ఎత్తులకు సంబంధించి లోపాలను, గర్భిణీలు, బాలింతల వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత సూపర్వైజర్, డాక్టర్,ఎఎన్ఎం తదితరులకు సమాచారం వెంటనే అందించాలని ఆదేశించారు. ఇటీవల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం ప్రత్యేకాధికారులను నియమించిన కలెక్టర్ మండల స్థాయి సమావేశాలలో మండల ప్రత్యేకాదికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద చేపట్టిన ప్లాంటేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని,వంద రోజుల పని దినాలు కల్పించాలని ఆదేశించారు.గోతులు తీయడం,మొక్కలు నాటడమే కాకుండా వాటి నిర్వహణ భాధ్యతలు కూడా చేపట్టాలన్నారు.మండలానికి మంజూరైన ప్రాజెక్ట్ ల పై ఎంపిడిఓలు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ కింది స్థాయిలో తగు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. డిఆర్డిఎ అధికారులతో సమీక్షిస్తూ బ్యాంకు లింకేజీలు కల్పించాలని,ఋణ రికవరీలు పూర్తి స్థాయిలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతి సమీక్షలో ఈ నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో చెత్త చెదారాలు తొలగించాలని, డంపులు లేకుండా చూడాలని తద్వారా డంప్ ఫ్రీ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చాలా ప్రాంతాలలో శ్రడ్డింగ్ మెషీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని,కొన్ని ప్రాంతాలలో వాటి ఆచూకి లేదని, వీటిపై ఎంపిడిఓలు విచారణ జరిపి నివేదికలు ఇవ్వాలని, భాద్యుల నుండి రికవరీ చేయడమే కాకుండా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక ద్రుష్టి సారించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జేసి డా.ఎం.జె అభిషేక్,రంపచోడవరం పిఒ కట్టా సింహాచలం,డ్వామా, డిఆర్డిఎ, ఐసిడిఎస్ పిడిలు ఎం. శివయ్య, వి. మురళి, ఎన్ సూర్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. జమాల్ భాషా,డిపిఓ టి. కొండలరావు, డివిజినల్ పిఒ వి ఎస్ కుమార్, హౌసింగ్ ఇఇ బాబు, మండలాల నుండి ఎంపిడిఓలు,తహసిల్దార్లు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార పరిరక్షణ మరియు ప్రమాణాల చట్టం

### ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ఆహార భద్రత అధికారి జి.వి.అప్పారావు హెచ్చరిక

### క్రిమి సంహారక మందులు వినియోగిస్తే చర్యలు తప్పవు



**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 03 :**

జిల్లాలో విక్రయిస్తున్న పండ్లు,ఆకు కూరలు, కూరగాయలలో మోతాదుకు మించి క్రిమి సంహారక మందులను వాడి నట్లు నిర్ధారణ అయితే ఏడేళ్లు జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించబడు తుందని ఆహార భద్రత అధికారి జి.వి.అప్పారావు విక్రయకేంద్రాల యజమానులను హెచ్చరించారు. ఆహార పరి రక్షణ మరియు ప్రమాణాల చట్టం 2006 లోని సెక్షన్ 59 ప్రకారం ఈ చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళ వారం ఆయన ఒక ప్రకటన జారీచేసారు. విశాఖ సిటీ పరిధిలోని రైతు బజార్లు, ప్యూర్ ఓ నాచు రల్, రిలయన్స్, స్పెన్సర్స్, మోర్ తదితర సూపర్ మార్కెట్లలో విక్రయిస్తున్న కూరగా యలు, ఆకుకూరలు, పండ్లలో విచ్చలవిడిగా పురుగుల మందులను జల్లుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. జాతీయ ఆహార పరిరక్షణ మరియు ప్రమాణాల సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం పై తెలిపిన సూపర్ బజార్లలో ఆకస్మిక తనిఖీ చేసి 34 శాంపిళ్లను ఫుడ్ ల్యాబ్ కి పంపినట్లు చెప్పారు.ల్యాబ్ రిపోర్టులో క్రిమి సంహారక మందులను వాడి నట్లు నిర్ధారణ అయితే జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించడం జరుగుతోందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. విక్రయదారులు కొనుగోలు చేసిన కూరగా యలు, ఆకు కూరలు, పండ్లను నీటితో శుభ్రప రచిన పిదప వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 5వ తారీఖున మండల కేంద్రంలో వైసిపి నాయకుల ఆత్మీయ సమావేశం

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 03**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలోని కళ్యాణ మండపం వద్ద ఈనెల 5వ తారీఖు గురువారం మండలంలోని 16 పంచాయితీల వైసిపి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించటం జరుగుతుందని, దీనికి ముఖ్య అతిథిగా పాడేరు శాసనసభ్యులు మత్స్యరస విశ్వేశ్వర రాజు పాల్గొంటున్నారని గూడెం కొత్త వీధి మండల వైసీపీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి సంయుక్తంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కావున గూడెం కొత్తవీధి మండల పరిధిలోగల 16 పంచాయతీల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు,వైసిపి మాజీ నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు, వార్డు సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ ఆత్మీయ సమావేశానికి విధిగా హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.



# రాజకీయాల్లో బంధు ప్రీతి వంటి ఆటంకాలు

### అధిగమించడం, సుదీర్ఘ రాజకీయ జీవితానికి అవసరమైన మనోధైర్యం, ఎం.పీ భరత్









**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 3**

గీతంలో సి.ఐ.ఐ.యువజన విభాగం యంగ్ ఇండియన్స్ నిర్వహిం చిన 8వ యంగ్ ఇండియన్స్ పార్లమెంట్లో పాల్గొన్న విశాఖ ఎం.పీ భరత్. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, విశాఖప ట్నం లో పది పాఠశాలల నుంచి 9 నుండి 12వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా,భరత్ రాజకీయాల్లో ఆయనకు ఎదురు అయ్యిన అనుభవాలను పంచుకున్నాను. రాజ కీయాల్లో బంధు ప్రీతి వంటి ఆటంకాలు - వాటిని అధిగమించడం, సుదీర్ఘ రాజకీయ జీవితానికి అవసరమైన మనోధైర్యం, రాజకీయ నాయకు లు, పరిపాలనా వ్యవస్థలో అధికారులు మధ్య వ్యత్యాసం, అతి ముఖ్యమైన సమస్యల పైన రాజకీయ పార్టీల సమన్వయం వంటి విషయా లపై ఎం.పీ మాట్లాడారు., ఈ కార్యక్రమం విద్యార్థులకు పార్ల మెంటరీ ప్రజాస్వామ్యం గురించి అవగాహన కలిగి స్తుందని, భవిష్యత్తులో ఇలాంటి వేదికల్లో మరిన్ని విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని శ్రీభరత్ గారు తెలిపారు.

# రైతులు చట్టపరమైన హక్కు కలిగి ఉంటే పట్టాలు ఇచ్చేందుకు సిద్ధం

### డిఎఫ్ఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో రామకృష్ణ





**చింతపల్లి సెప్టెంబర్ 3 పెన్ పవర్ :-**

రైతులు చట్టపరమైన హక్కు కలిగి ఉంటే ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని డిఎఫ్ఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో రామకృష్ణ అన్నారు. చౌడుపల్లి పంచాయితీలోని చవటపాడు, పెండ్లిమామిడి గ్రామాల మధ్య నెలకొన్న భూ వివాదాన్ని పరిష్కరించేందుకు వారు మంగళవారం స్థానిక సర్పంచ్ లలిత, మండల సర్వేయర్ సుభాకర్ తో కలిసి చౌడుపల్లి సచివాలయంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండ్లి మామిడి గ్రామానికి చెందిన రైతులు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు దరఖాస్తు చేసిన 42 ఎకరాల పోడు భూమి వివాదాస్పదంగా మారిందన్నారు. ఆ భూమి తమ గ్రామానికి చెందిందని పెండ్లి మామిడి గ్రామస్తులు చెబుతుండగా మరోవైపు తమ గ్రామానికి చెందుతుందని చవటపాడు గ్రామస్తులు వాదిస్తున్నారని అన్నారు. సమస్యను ఎక్కువకాలం పొడిగించకుండా ఇరు గ్రామాల ప్రజలు మంచి దృక్పథంతో ముందుకు రావాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి రైతులు చట్టపరమైన హక్కు కలిగి ఉంటే దరఖాస్తు చేసుకున్న రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాబోయే తరాలకు మంచి వాతావరణం అందించాలంటే అడవులు పెంపకం చాలా ముఖ్యమని అన్నారు. అడవులు పెంచేందుకు ఇరు గ్రామాల ప్రజలు ముందుకు వస్తే విఎస్ఎస్ పేరిట చెట్లు పెంచేందుకు ఫారెస్ట్ శాఖను ఉంది సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాల ప్రజల భూ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చవటపాడు, పెండ్లిమామిడి గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు, మాజీ సర్పంచ్ సాగిన కృష్ణ పడాల్ వైసిపి సీనియర్ నాయకులు గంగనపడాల్ టిడిపి మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, గిరిజన సంఘ నాయకుడు సాగిన చిరంజీవి, అటవీ శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### కలకత్తాలో డాక్టర్ పై జరిగిన అత్యాచారం

## హత్య ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి- సి ఐ.టి.యు



**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 03**

డాక్టర్ మౌమిత పై హత్యచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విడుట సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది .ఈ సందర్భంగ సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ,కలకత్తా మహా నగరంలో డాక్టర్ మౌమిత ను అమానవీయంగా హత్య చేసినటు వంటి దోషులను శిక్షించాలని డాక్టర్ మౌమితకు న్యాయం జరిగేలా చూడాలని భారతావని సిగ్గుపడేలా మహిళలపై చేస్తున్నటువంటి ఆకృత్యాలను విద్యార్థులు, మహిళలు పై చేస్తున్నటువంటి అఘాయిత్యాలను కట్టడి చేసేలా చర్యలు చట్టాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెన్నెల లక్ష్మి, మనీ, సన్యాసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 52వ వార్డులో పర్యటించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**ఎన్ఏడి, పెన్ పవర్, సెప్టెంబర్ 3**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 52వ వార్డు సంజీవ్ నగర్ కాలనీలోని డ్రైనేజ్ కాలువ పొంగి ఆ ప్రాంత మంచినీరు త్రాగే బోర్లు కలుషితమైన్నావని తెలుసుకొని, పశ్చిమ శాసనసభ్యులు గణబాబు పర్యటించారు. పర్యటనలో భాగంగా తాగునీరుతో మురుగు నీరు కలవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతారని తెలుసుకొని యుద్ధ ప్రాతిపదికన సమస్య నివారణ చర్యలు చేపట్టాలని, యుజిడి, సానిటరీ మరియు ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శరత్ చంద్ర, వై.తిరుమలరావు, పాల శ్రీను, కోటాని ఈశ్వరరావు, మరియు ముఖ్య నాయకులు స్థానికులు పాల్గొన్నారు.


## బాధితుడికి అండగా వైఎస్ఆర్సిపి..

### అచ్యుతాపురం బాధితుడికి వైఎస్ఆర్సిపి లక్ష రూపాయలు ఆర్థిక సాయం

### త్వరగా కోలుకోవాలని అధినేత జగన్మోహన్ రెడ్డి ఆశిస్తున్నారని తెలిపిన నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్

**సంతబొమ్మాలి, పెన్ పవర్, సెప్టెంబర్ 3**

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ ఫార్మా కంపెనీలో ఇటీవల జరిగిన ప్రమాదంలో మండలంలో చెట్ల తాండ్ర గ్రామానికి చెందిన పంగ శ్రీనివాసరావు గాయపడడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ చేతుల మీదుగా బాధితుడికి ఒక లక్ష రూపాయలను చెక్కును పార్టీ తరపున ఇవ్వడం జరిగింది. గాయాల నుండి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశిస్తున్నారని నియోజవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ బాధితుడికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ ఎం శ్రీరామ్మూర్తి, కోటబొమ్మాలి జడ్పిటిసి దుబ్బ వెంకటరావు, కోటబొమ్మాలి ఎంపీపీ రోనంకి ఉమామల్లేశ్వరరావు, వైయస్ఆర్ సీపీ నాయకులు పంగరామయ్య, పంగ అప్పన్న, మార్పు నాగభూషణరావు, పి.రామకృష్ణ, కొన్న శ్రీరాములు, కళింగపట్నం నాగరాజు, జి.చంద్రరావు, సుబ్బారావు, అన్నెపు రామారావు, చిన్ని జోగారావు, తదితరులు ఉన్నారు.



## అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం






**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 3**

శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన జడ్పిటిసి పోతురాజు బాలయ్య







**చింతపల్లి సెప్టెంబర్ 3 పెన్ పవర్**

కొత్తపాలెం పంచాయతీ లో పర్యటించిన జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఈసందర్భంగా ఆయన భీమసింగి ప్రభుత్వం పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల పనితీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తరువాత కప్పల గ్రామం సందర్శించి అంగన్వాడీ కేంద్రం పరిశీలించి విధ్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.పిల్లలకు సరఫరా చేసే కోడిగుడ్డు లను పరిశీలించడం జరిగింది.గ్రుడ్లు తీసుకునేటప్పుడు నాణ్యమైన గ్రుడ్లు తీసుకోవాలని, బాగు లేనీ గ్రుడ్లను తీసుకోరాదని అంగన్వాడీ కార్యకర్తకు సూచించారు.అంగన్ వాడి కేంద్రం అధిక వర్షాలకు పూర్తి గా కారిపోతుందనీ రిపేరు చేయించాలనీ అంగన్వాడీ కార్యకర్త కోరగా తనకు కేటాయించిన నిధులతో రిపేర్లు చేయిస్తానని హామీ ఇచ్చారు.తరువాత అధిక వర్షాలు వలన రహదారి లో గల కల్వర్టు కొట్టుకొని పోయిన చోట గ్రామ యువకులతో కలిసి శ్రమ ధానం చేసారు.ఆటోలు, బైక్ లు నడిచే విధంగా తాత్కాలికంగా బాగు చేయడం జరిగింది.ఈకలవర్టు విషయం గౌరవ కలెక్టర్ గారు మరియు ఐటిడిఎ పిఓ గారి దృష్టికి తీసుకుని వెళ్ళి నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు.ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వనగల బెన్నిబాబు,బూసరి కృష్ణారావు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు నాగూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఆదేశాలతో..అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు దాడులు









**అనకాపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 3**

జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్ ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూన్ లైట్ దాబా ఎదురుగా తుమ్మపాల గ్రామం వద్ద ఎస్సై వి.సత్యనారాయణ కు రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పద వ్యక్తుల కారును తనిఖీ చేయగా వారి వద్ద 25 కేజీల గంజాయిని, 5 మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని, నిందితులను రిమాండ్ కు తరలించారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 42 కేసులు నమోదు చేశారు. హెల్మెట్ రక్షణ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుల పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 272 కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందిపై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 526 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ. 1,99,310/- లు విధించారు. జిల్లా పోలీసులు రైడ్ చేసి, 4 కేసులు నమోదు చేసి, 4 గురు నిందితులను అదుపులోకి తీసుకుని, 5 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక పోలీసు అధికారులు అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించాలని, ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించాలనిఆదేశించారు. ఈనెల 7 న జగనన్న వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక ఐపీఎస్ గారు జిల్లాలో ఏర్పాటు చేసుకునే వినాయక ఉత్సవాల పందిళ్లు, మండపాలు నిర్వహించబోయే వారు ముందుగా కమిటీగా ఏర్పడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగల్ విండో విధానంతో లాగిన్ అయ్యి నిర్దేశించిన చలానరుసుం చెల్లించి అనుమతులు పొందాలన్నారు. నియమ నిబంధనలు మరియు భద్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు, సైబర్ క్రైమ్స్ గూర్చి మరియు నూతనంగా అమలవుతున్న మూడు చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, ఐపిఎస్ గారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## నిరంతరం ప్రజాసేవే కాదు..

# మీ ఆరోగ్యం జాగ్రత్త సారు....

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి**

**తెలుగు ప్రజలకు మీ అవసరం ఎంతో ఉంది**

**ఒక ముఖ్యమంత్రి శ్రామికుడై శ్రమిస్తున్నారుజ**

**పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కనిపించడం లేదు**

**చేతనైతే సాయం చేయాలి తప్ప శవాలపై పేలాలు ఏరుకోవద్దని బి.వి.రామ్ హితవు**

**సెప్టెంబర్ 05 న తెలుగు శక్తి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం**






**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 03 :**

తెలుగు ప్రజల శ్రేయస్సును ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ కోరారు. విజయవాడ చరిత్రలో కనివిని రీతిలో సంభవిం చిన ఘోర విపత్తు కారణంగా లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులు కావడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను ఎంతగానో కలచి వేసిందన్నారు. ఈ పరిస్థితులలో పగలు రాత్రి తేడా లేకుండా నిద్రాహారాలు మానుకొని చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారన్నారు. తన ఆరోగ్యాన్ని కూడా ఫణంగా పెట్టి చంద్రబాబు నాయుడు ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. అయినప్పటికీ ఆరోగ్యం పట్ల తగ్గిన శ్రద్ధ చూపాలని చంద్రబాబు నాయుడుకు బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక శ్రామికుడిలా శ్రమిస్తూ ఉంటే పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కళ్ళు కనిపించడం లేదన్నారు. ప్రజలు ఛీ కొట్టినా ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకపోయినా.. అదేపనిగా చంద్రబాబు నాయుడు పైన, కూటమి ప్రభుత్వం పైన బురద జల్లే ప్రయత్నం చేయడం తగదన్నారు. ప్రజలు బాధపడుతుంటే వారికి తగిన రీతిలో సహాయం చేయాల్సింది పోయి.. శవాలపై చిల్లర ఏరుకునే రీతిలో వైయస్ జగన్ దిగజారిపోయి మాట్లాడుతు న్నారన్నారు. ఇప్పటికైనా జగన్ తన పద్ధతిని మార్చుకుని చేతనైతే వైసీపీ శ్రేణులను సహాయ పునరావాస కార్యక్రమాలలో పాల్గొనే విధంగా దిశానిర్దేశం చేయాలన్నారు.ప్రొఫెసర్ శాంతమ్మ కు పద్మశ్రీ లేదా పద్మభూషణ్ ప్రదానం చేయాలి. సెప్టెంబర్ 5 వ తేదీన.ఉపాధ్యాయుడు భారత మాజీ రాష్ట్రపతి దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి (గురు పూజోత్సవం) ని పురస్కరించుకుని తెలుగు శక్తి ఆధ్వర్యంలో ముగ్గురు గురువులకు ఘనంగా సత్కరించబోతున్నారు. ఈ నేపథ్యంలోనే గురుపూజోత్సవం పోస్టర్ ను భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆవిష్కరింపజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 95 సంవత్సరాల వయసులోనూ విద్యా బోధన చేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు కేంద్రం ప్రభుత్వం పద్మశ్రీ లేదా పద్మభూషణ్ ప్రదానం చేయాలని .. రామ్ విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఈనెల 5వ తేదీన బీచ్ రోడ్ లోని హోటల్ అంబికా సీ గ్రీన్ లో ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులను తెలుగు శక్తి ఘనంగా సత్కరిస్తుందని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, డాక్టర్ కే సురేష్, తెలుగు శక్తి యువత అభివృద్ధి సలహాదారు వి.వంశీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో వాయు నాణ్యతను మెరుగుపరచడానికి తగిన చర్యలు

### నగర వాయు కాలుష్యం పై జీ.వీ.ఎం.సీ కమిషనర్ సమీక్ష





**విశాఖ సిటి, పెన్ పవర్,సెప్టెంబర్ 03**

విశాఖ నగరం లో గాలి నాణ్యతను మెరుగు పరచడానికి నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ సంబంధించిన వర్క్ ల కోసం జీ.వీ.ఎం.సీ కమిషనర్ సంపత్ కుమార్ ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి విభాగం, ఏపీ.ఈ పీ.డీసీ.ఎల్, ఆర్టి.ఓ, ఏపీ.ఎస్.ఆర్టీసీ ట్రాఫిక్ పోలీస్, అగ్రికల్చరల్ మరియు గ్రేటర్ విశాఖ సిటిజన్ ఫోరం తో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనిలో భాగంగా నగరంలోని జంక్షన్ల విస్తరణ, మెరుగుదల పనులు మరియు రౌండాబౌట్స్ వంటివి నగరం లో ప్రధాన జంక్షన్ల వద్ద ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు తెలిపారు.ఇందులో భాగంగా నగరంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచేలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా నగరంలో గాలి నాణ్యత మెరుగుద లకు మెకానికల్ స్వీపింగ్ యంత్రాల ద్వారా 250 కిలోమీటర్ రోడ్లను శుభ్రం చేస్తున్నామన్నారు . వ్యర్థాలను తరలించేటప్పుడు పూర్తిగా టార్పా లిన్ తో కప్పి తరలించాలని సూచించారు. రోడ్ల మీద దూళిని తగ్గించడానికి, 40 ఫీట్ పైన ఉన్న రోడ్లు అన్నీ చివర నుంచి ఆ చివరి వరకు రోడ్లు గా చేస్తామని ఆయన తెలిపారు . పరిశ్రమల ఉద్గారాలు నియంత్రణలో ఉండేలా ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఆయన తెలిపారు. నగరం లోని ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలను గుర్తించి ఓవర్ బ్రిడ్జిలు మరియు రౌండబౌట్స్ కటడానికి, ట్రాఫిక్ పోలీస్ మరియు నేషనల్ హైవే విభాగం వాళ్ళకి జీ.వీ.ఎం.సీ ద్వారా సహకారం అందిస్తాం అని తెలిపారు. అనంతరం ఏపీ.ఈపీ.డీసీ.ఎల్ అధికారులు నగరంలో విద్యుత్ చార్జింగ్ స్టేషన్ ను మరియు విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంపొందించే చర్యలు తీసుకుంటామని కమీషనర్ కు తెలిపారు. ఈ సమీక్షా సమావేశం లో ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి విభాగం, ఏపీ.ఈ పీ.డీసీ.ఎల్, ఆర్టి.ఓ, ఏపీ.ఎస్.ఆర్టీసీ,ట్రాఫిక్ పోలీస్, అగ్రికల్చరల్ మరియు గ్రేటర్ విశాఖ సిటిజన్ ఫోరం మరియు జీ.వీ.ఎం.సీ అధికా రులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బార్లుగా మారిన ప్రభుత్వ భవనాలు







**సంతబొమ్మాళి, పెన్ పవర్, సెప్టెంబర్ 3**

మందు బాబులం, మేము మందు బాబులం, మందు తాగితే మాకు మేమే మహనీయులం. మహనీయుల మాట దేవుడికి ఎరుగు, ప్రస్తుతం మాత్రం ప్రభుత్వ కార్యాలయాలను కూడా వదలకుండా మమ్మల్ని ఆపేది ఎవడంటూ తాగిన సీసాలు బద్దలు కొడుతూ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, ఉద్యోగులకు గ్రామ ప్రజలకు ఇబ్బందులు కొనితేస్తున్నారు.. వివరాల్లోకి వెళితే ఇటీవల కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బహిరంగ ప్రదేశాల్లో మద్యం మందుబాబులు పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికీ సంతబొమ్మాళి లో పోలీసులు మాత్రం పట్టించుకోవడంలేదని కొందరు వాపోతున్నారు. మండల కేంద్రమైన సంతబొమ్మాళి లో ఒకవైపు ఉన్న రైతు భరోసా కేంద్రం, మరోవైపు అంగన్వాడీలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, కమ్యూనిటీ హాల్ భవనాలు ఉన్న ప్రదేశంలో మందుబాబులు రెచ్చిపోతున్నారు. ఆ భవనాలలో మందు బాబులకు అడ్డగా మార్చుకొని అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయి.పగలు రాత్రి తేడా లేకుండా మద్యం సేవించడమే కాకుండా పేకాట కూడా ఆడుతున్నారని పలువురు వాపోతున్నారు. అక్కడ ఉన్న ప్రభుత్వ భవనాల సైతం మందు బాబులు వదలడం లేదని స్థానికులు అంటున్నారు. మద్యం సేవించిన అనంతరం బాటిల్ లను పగలగొట్టడం, పేకాటకార్డులను ఎక్కడపడితే అక్కడ చిందర వందరగా వేయడంతో మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. మద్యం పై ఎన్నో నిబంధనలు ఉన్నప్పటికీ మందు బాబులకు ప్రభుత్వ భవనాలు అడ్డాగా మారడం విస్మయానికి గురిచేస్తుంది. విచ్చలవిడిగా మద్యం తాగి ఖాళీ సీసాలు మిగిలిన తినుబండారాను అక్కడే పడేసి వెళుతున్నారు.ఇన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ఇటువైపు ఏ ఒక్క పోలీస్ గస్తీకి రారని పోలీసులు వస్తారేమోనని భయం కూడా లేదని దీనివల్ల విచ్చలవిడిగా అర్ధరాత్రి వరకు మద్యం సేవిస్తూ సిగరెట్లు తాగుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ భవనాలలో మద్యం తాగే వారి పట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మట్టి గణపతి ప్రతిమలనే పూజిద్దాం..పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి .







**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 3 :**
విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా నగర ప్రజలు వినాయక చతుర్ధికి మట్టి గణపతినే పూజించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ తో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి గణపతినే పూజించాలనే కార్యక్రమంపై నివాసిత సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆర్పీలు, ఎస్.హెచ్.జి గ్రూపు సభ్యులతో అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్, కమిషనర్ ముందుగా నగర ప్రజలకు ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత నగరవాసులపై వుందని, అందుకు నివాసిత సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆర్పీలు, ఎస్.హెచ్.జి గ్రూప్ సభ్యులు, నగర ప్రజలు మట్టి గణపతినే పూజించాలని విజ్ఞప్తి చేశారు. వినాయక ప్రతిమలలో ప్లాస్టో పారిస్, ధర్మోకోల్ వాడటం వలన అందులో ఉన్న రసాయనాలు పర్యావరణానికి హాని కలగడమే కాకుండా సముద్ర జలాలు కలుషితమవుతున్నాయని, వాయు కాలుష్యం ఏర్పడి ప్రతి జీవి



ప్రాణ హానికి కారణమవుతున్నాయన్నారు. విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ పై పాఠశాలల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు పెట్టి బహుమతులు జివిఎంసి అందజేయడం జరిగిందని ఆమె గుర్తు చేశారు.తదుపరి జీ.వీ.ఎం.సీ కమిషనర్ మాట్లాడుతూ ప్రకృతిని గౌరవించకపోవడం వలన మనం అనేక విపత్తులు చూస్తున్నామని, కాలుష్యంలో మన నగరం అగ్రస్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వినాయక చవితి సందర్భంగా నగరం లో కాలుష్యం పెరగకుండా ముఖ్యంగా రిసోర్స్ పర్సన్స్, మహిళా సంఘాలు ప్రజలలో అవగా హన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కుటుంబం మన బాధ్యతగా భావించి మట్టి వినాయక ప్రతిమలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూజించాలని విజ్ఞప్తి చేశారు. మన బావి తరాలకు ఆరోగ్యవంతమైన జీవితం అందించేందుకు అందరూ సహకరించి కాలుష్య నివారణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మేయరు, కమీషనరు ఈ కార్యకమం లో పలువురు నివాసిత సంక్షేమ సంఘాల ప్రతినిధులకు, ఎస్.హెచ్.జి సభ్యులకు, ఆర్.పి లకు మట్టి వినాయక ప్రతిమలను అందించి స్ఫూర్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు ఎస్.ఎస్.వర్మ, డి.వి రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ యు.సి.డి ఫణి రామ్, ఎస్.ఆర్.యు కో–ఆర్డినేటర్ శ్రీనివాస రాజమణి, నివాసిత సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రిసోర్స్ పర్సన్స్, మహిళా సంఘ గ్రూపు సభ్యులు, జీ.వీ.ఎం.సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిలో లొంగి పోక... తొందరపాటు నిర్ణయాలతో ఒంటరైపోకు...

### మన గెలుపుకు పార్టీ కారణమైతే మన ఓటమికి మనమే కారణము కాకూడదు

### మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి





**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 3**
రాజకీయంలో గెలుపోవటములు ఒడిదుడుకులు సహజమేనని మన గెలుపుకు పార్టీ కారణమైతే,,,, నమ్మిన పార్టీని నాయకులు కార్యకర్తలను నట్టేట ముంచి స్వ ప్రయోజనాలకు ఆశపడి సిద్ధాంతాన్ని ప్రక్కన పెట్టే వారిని పార్టీ క్షమించదని,13 వ వార్డు కార్పొరేటర్ తీరుపై వార్డు నాయకులు కార్యకర్తలు వివిధ సంఘాల ప్రతినిధులు నగర మేయర్ కొలగాని హరి వెంకట్ కుమారి.వైసిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కష్టకాలములో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధుల హోదాలో ఉన్నవారు జవాబుతనం కలిగి ఉండాలని, ఏకపక్ష నిర్ణయంతొ ప్రతిపక్షంతో కలవడం సమంజసం కాదని, సమస్యలు వచ్చినప్పుడు దృఢ సంకల్పం కలిగి ఉండాలని ఆమె అన్నారు. సమస్యలు ఏమైనాప్పటికీ తమ దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే పరిష్కరించేందుకు కృషి చేస్తామని,2029 లో తిరిగి జగన్ ప్రభుత్వం రావడం ఖాయమని అప్పటివరకు ఓర్పు సహనం కలిగి ఉండాలని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.కేవలం 13 వ వార్డుకే 150 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని ఇవేమీ పట్టని ప్రజాప్రతినిధి సుప్రయోజనాలకై ప్రతిపక్షంతో జతకట్టడం సమంజసం కాదని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీను. అల్లంపల్లి రాజబాబు మాట్లాడుతూ 13వ వార్డు కార్పొరేటర్ ఒక్కరే తీసుకున్న నిర్ణయాలకు వార్డు ప్రజలు నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారని కార్పొరేటర్ ను వైఎస్ఆర్సిపి సభ్యుల తీర్మానంతో పార్టీ నుండి దూరం పెడుతున్నామని రానున్న రోజులలో పార్టీ విధివిధానాలు కట్టుబడి ఉన్నవారికి బాధ్యతలు అప్పజెప్పడం జరుగుతుందని, తాత్కాలికంగా వైసీపీ సీనియర్ నాయకులు ప్రస్తుత రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్ ను వార్డు బాధ్యతలు చేపట్టవలసిందిగా వార్డు తరపున వచ్చిన నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు తీర్మానించినట్లు తెలియజేశారు.కార్యక్రమంలో 13వ వార్డు నాయకులు కార్యకర్తలు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యంతో సమావేశం





**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్. 03**



డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా కలెక్టర్ వారి సమావేశ మందిరం నందు హరీంద్ర ప్రసాద్, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జరిగింది డా.పి.జగదీ శ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి సమక్షంలో జిల్లాలో గల ప్రైవేటు ఆసుప త్రుల యాజమాన్యం వారితో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో డా.పి.జ గదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాన్ని ఆహ్వానిస్తూ ఈ క్రింది విషయాలు మీద పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేశారు..సీజనల్ వ్యాదులైనటు వంటి డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, మరియు కీటక జనిత వ్యాదుల గురించి ఆసుపత్రులలో సంభవించు ప్రమాదా . లు గురించి ఉదా: అగ్ని ప్రమాదాలు, పవర్ షార్ట్ సర్క్యూట్, మొదలగు ప్రమాదాలు జరిగినప్పు డు మొదటగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికీ తెలియచేయవలెను. టి.బి నోటిఫికేషన్స్, రిపోర్ట్స్, వారికి తెలియచేయవలెను,వ్యాది నిరోధక టీకాలు, గర్భిణీ ప్రసవములు మరియు సేవలు సంబంధిత ఆరోగ్య అధికారికి తెలియ చేయవలెను ప్రతీ ఆసుపత్రి వారు ఫైర్ ఆడిట్, ఎలక్ట్రిసిటీ ఆడిట్, మాక్ డ్రిల్ క్రమం తప్పకుం డా సంబందిత శాఖల వారి సమన్వయంతో నిర్వహించాలని తెలియచేసారు. ఎన్టీఆర్ వైద్య సేవ గుర్తింపు గల ప్రైవేటు ఆసుపత్రుల వారు అదనపు రుసుము లు వసూలు చేయరాదని (మందులు, ల్యాబ్ టెస్ట్స్)క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఏక్ట్, 2002 ప్రకారం ఆసుపత్రులు నమోదు తప్పనిసరి అని తెలియచేశారు. పి.సి.పి. ఎన్.డి.టి ఏక్ట్ ప్రకారం అన్ని అల్ట్రాసౌండ్ కేంద్రములు నమోదు తప్పనిసరి అని తెలియ చేశారు మరియు లింగ నిర్ధారణ చేయరాదని తెలియచేశారు.మొదలగు పై విషయములే కాకుండా చైర్మన్ – జిల్లా కలెక్టర్ వారు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు ప్రైవేటు ఆసుపత్రుల వారందరిని సీజనల్ వ్యాధులపై ముందుగా సమాచారాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి తెలియచేయాలని మరియు డెంగ్యూ, మలేరియా, మొదలగు వ్యాధులకు అధిక ఫీజులు వసూలు చేయకూడదని మరి యు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన పత్రాలన్నీ క్రమం తప్పకుండా అప్డేట్ గా ఉంచు కొని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి సహకరించాలని తెలియచేసారు.

ఈ సమావేశం నందు జిల్లా ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మొంజపుట్టులో సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

### –మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస బాబు





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 03.**
మండలంలో జోలపుట్టు పంచాయతీ మొంజపుట్టు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఎలా చెయ్యాలో, పురుగు మందుల వాడకం వాటి దుష్ప్రభావాలపై శాస్త్రీయంగా వివరించి రైతులకు పూర్తిగా అవగాహన కల్పించారు. అలాగే గోమూత్రము, పేడ మరియు వేప ఆకులతో నీమాస్త్రము తయారీ తదితర విషయాలపై రైతులకు క్షుణ్ణంగా వివరించారు. పంటలను నాశనం చేసే పురుగుల నుండి ఏ విధంగా పంటను కాపాడు కోవాలో తెలియజేశారు. పురుగులు మందులు, కలుపుమందులు వాడితే భవిష్యత్ లో నేల దెబ్బతినీ తరువాత కాలంలో ఆ నెలలో అస్సలు పంటలు పండే అవకాశం ఉండదని, ఈ కారణంగానే రైతులు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కలిగి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస బాబుతో పాటు ప్రకృతి వ్యవసాయ మండల కోఆర్డినేటర్ కె ఆనంద్, జోలపుట్టు వి హెచ్ ఏ కె మోహన్, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# సుజనకోటలో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలి





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 03**
ముంచంగిపుట్టు మండలంలోని సుజనకోట పంచాయితీ, సుజనకోట గ్రామంలో బహిర్భుమికి, మల విసర్జన చేసేందుకు గ్రామ మహిళలు, పురుషులు అనేక అవస్థలు పడుతున్నారు. ఇటీవల విస్తారంగా కురిసిన భారీ వర్షాల కారణంగా మత్స్యగెడ్డ పూర్తిగా నీరు నిండి సుజనకోట గ్రామ సరిహద్దు ప్రాంతమంతా ప్రమాధభరితంగా మారింది. ఈ సందర్భంగా సుజనకోట గ్రామస్తులు వరహాలమ్మ, లక్ష్మమ్మ, సరోజిని, సరస్వతి పాత్రికేయులతో మాట్లాడుతూ...గ్రామంలో సుమారు 100 కుటుంబాలకు గాను 700 మంది జనాభా కలిగి ఉన్నామని, గ్రామ పరిసరాలంతా మత్స్యగెడ్డ చేరి నీటితో నిండిపోయాయన్నారు. దీంతో గ్రామస్తులు మల విసర్జన, బహిర్భుమి వెళ్లేందుకు గ్రామ సమీపంలో ఎటువంటి అనువైన ఖాళీ ప్రదేశాలు లేకపోవడంతో సమీపంలో ఉన్న దట్టమైన ప్రాంతంలో సుమారుగా రెండు కిలోమీటర్లు మేర సుదూర ప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం మలవిసర్జన, బహిర్భుమికి అటవీ ప్రాంతంలో వెళ్తుండటంతో ఏ సమయంలో విష సర్పాలు కాటేస్తాయోనని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నామన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి మలవిసర్జన, బహిర్భుమి నిమిత్తం తమ గ్రామానికి సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి మా సమస్యను తీర్చాలని సుజనకోట గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, ఈశ్వరమ్మ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల ఒప్పంద జీవోలను వెంటనే అమలు చేయాలి

### సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకులు :- పాంగి ధనుంజయ్.





**చింతపల్లి సెప్టెంబర్ 3 పెన్ పవర్**
గత సార్వత్రిక ఎన్నికల ముందు ఆశ వర్కర్ల యూనియన్ తో ప్రభుత్వం చేసిన ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకులు పాంగి ధనుంజయ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు వరకోటి లక్ష్మి, భానుమతి, చెల్లయమ్మ, బాలమ్మలతో కలిసి మండలంలోని తాజంగి, లంబసింగి పీ హెచ్ సి వైద్యాధికారులకు ఆశ వర్కర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలపై ఎన్నికలకు ముందు 66 రోజుల దీక్ష ల సందర్భంగా సిఐటియు ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రతినిధులతో కుటుంబ శిశు సంక్షేమ శాఖ అధికారు లు జరిపిన చర్చల అనంతరం ఇచ్చిన హామీలు ఎన్నికల సమీపించడంతో జీవోలను తాత్కాలికంగా ఆపివేశారని కొత్త కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు నెలల గడుస్తున్న నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపిన జీవోలను తక్షణమే అమలు చేసి ఆశ సిహెచ్ డబ్ల్యూ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 60 సంవత్సరాలు నిండిన ఆశ వర్కర్లకు రిటైర్మెంట్ జీవో విడుదలయ్యే వరకు రిటైర్మెంట్ చేయకూడదని, ఏజెన్సీ ప్రాంతంలో ఆశ వర్కర్లకు రికార్డులు ఐ టి డి ఏ నుండి ఇవ్వాలని, 66 రోజుల దీక్షల సందర్భంగా ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేసి న్యాయం చేయాలని, సిహెచ్ డబ్ల్యు లను హెర్షవర్కర్లుగా మార్చాలని అన్నారు. అంతేకాకుండా మొదటి మంగళవారం అసడే జరపాలని సబ్ సెంటర్ మీటింగులు నెలకు ఒక్కసారి మాత్రమే జరపాలని పని భారం తగ్గించాలని అన్నారు. రిఫర్ కేసులతో వెళ్లిన సందర్భంలోని ఆశ వర్కర్లకు టీఏ డిఏ లు వర్తింపచేయాలని, ఆశ వర్కర్ల పై రాజకీయ, పై అధికారుల ఒత్తిడిని, వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తే నిష్పత్తులో ఆశ, సిహెచ్ సమస్యలపై మరో పోరాట రూపకల్పన చేసి ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల పిహెచ్సి నాయకులు దేశగిరి సుభద్ర, హైమావతి, బిసాయి ఈశ్వరమ్మ,సింహాచలం ఇంకా ఆశా, సి హెచ్ డబ్ల్యూ లు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

# కృష్ణానది వరద ఉధృతి పూర్తిగా తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్











**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 3**

జలదిగ్బంధంలో చిక్కుకుపోయిన లంక గ్రామాలలోని ప్రజలకు కొల్లూరు లాక్ ల వద్ద నుంచి 40 బోట్ల ద్వారా భోజనం, తాగునీరు, ఆహార పదార్థాలను పంపిణీ చేస్తున్న ప్రక్రియను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మంగళవారం పరిశీలించారు. ఆయా ప్రాంతాలకు వెళ్తున్న ఆహార పదార్థాల వివరాలను ప్రజాప్రతినిధులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరద పరిస్థితిపై అన్ని శాఖల అధికారులతో స్థానిక ఎండిఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కరకట్ట బలహీనపడిన ప్రాంతాలను పరిశీలించి కరకట్ట బలోపేతం చేయాలని మంత్రి రవికుమార్ తెలిపారు. నాణ్యమైన మంచి భోజనం నిర్వాసితులకు అందించాలని అధికారులకు సూచించారు. నాలుగు రోజులుగా అధికారులు పగలు, రాత్రి శ్రమించడం, ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా సమర్థంగా సహాయక చర్యలు చేపట్టారని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. కరకట్ట తెగకుండా బలోపేతం చేయడం అభినందనీయమన్నారు. రహదారిపై పడిన గండ్లు పూడ్చాలన్నారు. లంక గ్రామాలలో విద్యుత్ పునరుద్ధరణకు సిపిడిసిఎల్, ఎస్పీడీసీఎల్ నుంచి 1000 మంది లైన్మెన్లను పంపుతామన్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. లంక గ్రామాల కొరకు 1000 సోలార్ ల్యాంప్ లు ఇస్తామన్నారు. రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు దెబ్బతిన్నాయన్నారు. బోట్లు ప్రయాణిస్తున్నందున విద్యుత్ నిలిపివేసి జనరేటర్ల ద్వారా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. బోట్లలో వెళ్లే వారికి తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరద తగ్గిన తర్వాత విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలన్నారు. వరద తగ్గిన తర్వాత సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే కొరకు ప్రకాశం జిల్లా నుంచి అధికారులను పంపుతామన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణ జీవ జీవాల నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రమాదం పొంచి ఉందని గుర్తించి అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో మరో 48 గంటలపాటు అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇప్పటివరకు అధికారుల టీం వర్క్ చాలా బాగుందని, ఎంతో బాధ్యతతో పనిచేశారని మంత్రి అభినందించారు. ముఖ్యంగా లంక గ్రామాలలోని ప్రజలకు తాగునీరు, వైద్యం, భోజనం సకాలంలో అందించాలన్నారు. అనారోగ్యానికి గురికాకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు శరవేదంగా చేపట్టాలన్నారు. 24 వేల మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రికి భోజనం అందించడం సాహసోపేతమైన చర్యగా అభివర్ణించారు. ఇతర జిల్లాల నుంచి అవసరమైన అధికారులను నియమిస్తామన్నారు. ఇప్పటికే నలుగురు ఉప కలెక్టర్లను నియమించినట్లు తెలిపారు. గత మూడు రోజులుగా రెవెన్యూ, పోలీసులు 24 గంటల పాటు పనిచేస్తున్నారని ప్రత్యేకంగా అభినందించారు. మరో రెండు రోజులు అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు. ముఖ్యంగా కరకట్టకు అనధికారికంగా 65 పైపులైన్లు కొందరు వేయడంతో ఆ ప్రాంతంలో కరకట్ట బలహీన పడిందన్నారు వాటిని తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణానది వరద ఉధృతి 8.64 లక్షల క్యూసెక్కులకు తగ్గడంతో ప్రమాదం కొంతమేరకు తగ్గినట్లేనని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వరద తగ్గిన తర్వాత లంక గ్రామాలలో పేర్కొన్న బురద, చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించడానికి యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. చరిత్రలో ఎన్నడు లేనంతగా కృష్ణానది వరద ప్రవాహం 11.50 లక్షల క్యూసెక్కులకు చేరడంతో 24 హ్యాబిటేషన్లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయన్నారు. అందులో 24 వేలమంది లంక గ్రామాలలోనే ఉండిపోయారని తెలిపారు. ఆ గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా జనరేటర్లు ఏర్పాటు చేసి 750 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. వారికి ఆహార పదార్థాలు అందించడానికి 40 మర బోట్లు నడుపుతున్నామని, 200 లైఫ్ జాకెట్లు కొనుగోలు చేసే సిద్ధంగా ఉంచామన్నారు. 65 మంది గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామన్నారు. కరకట్టలు నాలుగు చోట్ల బలహీనపడి లీక్ అవుతున్నప్పటికీ అధికారులు, గ్రామ ప్రజల సహకారంతో యుద్ధ ప్రాతిపదికన నివారించగలిగామన్నారు. నూతన జిల్లాలో అధికారులు తక్కువమంది ఉన్నప్పటికీ ఉన్న మానవ వనరులతోనే రిస్క్యూ చేసి విపత్తు నుంచి బయటపడ్డామన్నారు. అయినప్పటికీ కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలలో బలోపేతం చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సైనికులు మాదిరిగా నిరంతరం ఆ ప్రాంతంలో కాపలా కాయాలన్నారు. ముఖ్యంగా జల వనరుల శాఖ, పంట కాలువల ఇంజనీర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం సమర్థంగా పని చేసిందని అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోజుకి మూడు పర్యాయాలు బాపట్ల జిల్లా పరిస్థితులపై ఫోన్ లో మాట్లాడుతున్నారని చెప్పారు. అధికారుల పనితీరుపై సీఎం ప్రశంసించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ కూడా ఫోన్లో మాట్లాడి అధికారుల పనితీరును అభినందించారన్నారు.లంక గ్రామాలలోని ప్రజలకు పంపిణీ చేసే భోజనం నాణ్యతలో రాజీ పడరాదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నీట మునిగిన గృహాలు, జలవిగ్బంధంలో చిక్కుకున్న కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఒక కుటుంబానికి 25 కేజీల బియ్యం, నూనె ఒక లెటర్ ప్యాకెట్, కందిపప్పు ఒక కిలో, పంచదార ఒక కిలో, బంగాళదుంపలు ఒక కిలో, ఉల్లిపాయలు ఒక కిలో, చేనేతలు మత్స్యకారులు ఉంటే ఆ కుటుంబాలకు 50 కిలోల బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. లంక గ్రామాలలో 8,600 కుటుంబాలు ఉన్నాయని ప్రాథమికంగా అంచనా వేశామన్నారు. ప్రస్తుతం 9 వేల కుటుంబాలకు సరిపడా సరుకులు సిద్ధంగా ఉంచామన్నారు. ఈరోజు ఉదయం 10 గంటలకల్లా 56 వేల లీటర్లను లంక గ్రామాలకు అందించామన్నారు. 24 వైద్య శిబిరాలు లంక గ్రామాలలో కొనసాగుతున్నాయన్నారు. లంక గ్రామాలలోని పశువుల కొరకు ఇప్పటికే 95 మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందించామని, అదనంగా 400 మెట్రిక్ టన్నులు పశుగ్రాసం తెప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరంతరం పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి పరిస్థితులలో డయేరియా వంటి అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి లంక గ్రామంలో, గృహంలో పేర్కొన్న బురద తొలగించడానికి పంచాయతీ శాఖ అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. దెబ్బతిన్న గృహాలు, ప్రభుత్వ సంక్షేమ భవనాలు, వ్యవసాయ, ఉద్యాన పంటలు, రోడ్లు, బోట్ల నష్టం అంచనాల సర్వే పక్కాగా చేపట్టడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. లంక గ్రామాలలోని ప్రజల సహాయ చర్యల కొరకు అధికారులు ఛాలెంజ్ గా పనిచేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. నిత్యవసర సరుకులు, వైద్యం సకాలంలో అందించేలా చూడాలన్నారు. ఇప్పటివరకు అధికారులు ఎంతో బాగా పనిచేశారని ప్రశంసించారు. సహాయక చర్యలపై పర్యవేక్షణ, చిత్తశుద్ధితో అధికారులు పనిచేస్తే విపత్తు నుంచి పూర్తిగా బయటపడతామని తెలిపారు. వరద తగ్గిన తర్వాత సహాయక చర్యలకు యంత్రాంగం సిద్ధం కావాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. గతంలోకంటే వరద చాలా అధికంగా రావడంతో లంక గ్రామాల ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. వరద తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తులో అధికారులు అవిశ్రాంతంగా పనిచేసే పరిస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు. ప్రజలకు సహాయం అందించడంలో అధికారులు వెనుకాడరాదన్నారు. అధికారికంగా ప్రకటించే వరకు లంక గ్రామాలలోని ప్రజలు ఎలాంటి రాకపోకలు సాగించరాదని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం సమర్థంగా పనిచేస్తుందన్నారు. పోలీసులు నిరంతరాయంగా గ్రామాలలో సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు. అధికారికంగా ప్రకటన విడుదల చేసే వరకు ప్రజలు అటు ఇటు తిరగటానికి వీలులేదని పోలీసులకు ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఆర్ డి ఓ లు, తదితరులు ఉన్నారు.

## వర్మ ఆలోచన తో ముందుకు సాగుతున్న కోమలి కిషోర్ రెడ్డి



**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 3**

కోమలి గ్రామంలో సుమారు8 ఎకరాల త్రాగునీటి చెరువు ఉంది.అది పూర్తిగా పూడిక తీయకపోవటం తో చెరువు మొత్తం తూటి కాదా, గుర్రెపు డెక్క తో నిండిపోయింది. ఈ చెరువు నింపడానికి గతంలో ఎన్ని లక్షలు వెచ్చించిన నిండని పరిస్థితి నెలకొంది. కానీ ఇప్పుడు కురిసిన వర్షాలకు చెరువు నిండి నిండు కండల మారింది. ప్రస్తుతం నీటిని జాగ్రత్తగా వాడి రాబోవు రోజుల్లో మరమ్మత్తులు చేస్తే నీటి కష్టాలు నుండి విముక్తి లభిస్తుంది అని వర్మ గ్రామస్తులతో, కిషోర్ రెడ్డి తో అన్నారు. గ్రామంలో అందరూ ఒక మాట మీద నిలబడి అబివృద్ధికి బాటలు వేసుకోవాలి అని సూచించారు.

## అంధుల ఆశ్రమంలో జనసైని కుల అన్నదానం



**నాగులుప్పలపాడు(చీరాల), సెప్టెంబర్ 03,పెన్ పవర్**

ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మ దినోత్సవ వేడుకలలోభాగంగా, బి.నిడమానూరు గ్రామ జనసే న నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఒంగోలు రావి ఆంజనేయులు స్ట్రీట్ లోని, "గుడ్ న్యూస్ మినిస్టరీస్" అంధుల ఆశ్రమంలో విద్యార్థినీ, విద్యార్థులకు అన్నదానం చేశా రు. కార్యక్రమంలో జనసేన నా యకులు ఊదరగుడి వెంకట సుబ్బారావు, మర్రిరవి, నన్నం రవితేజ, నూకతోటి సాయి కుమార్, ఇస్తర్ల కరీం భాషా, యాదాల దుర్గా పవన్, మండ ల ఉపాధ్యక్షులు ఊదరగుడి స్టాలిన్ బాబు, బొలిమేర సుధా కర్, సోషల్ వర్కర్ స్వర్ణ మో హన్ రావు, వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు.

## పోట్లూరు పాఠశాలాల్లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన జనసేన నాయకులు





**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 03**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని మండలంలోని పోట్లూరు గ్రామంలో స్థానిక జనసేన నాయకులు ఆత్మకూరు సుధాకర్ సౌజన్యంతో మండల ప్రాథమిక పాఠశాల మరియు ఎస్టీ కాలని పాఠశాలల్లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండల జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలలో భాగంగా ఆయన పుట్టిన రోజు పురస్కరించుకుని నిన్నటి రోజున స్కూలు శెలవు ఉండటం తో స్థానిక ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ తో పాటు స్వీట్స్ చాక్లెట్లు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. నేటి బాలలే రేపటి ఉన్నతమైన విలువలు కలిగిన పౌరులుగా ఎదిగే విధంగా విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ గారి తాపత్రయం కూడా ఉత్తమ సమ సమాజ స్థాపన లక్ష్యం. అలాంటి మంచి వ్యక్తి నిండు నూరేళ్ళ ఆయు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని బాల వాక్కులే బ్రహ్మ వాక్కులు గా ఉండటం కోసం విద్యార్థులతో పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పించడం జరిగిందన్నారు. ఈవిధంగా సహకరించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు గుడ్లూరు మండల జనసేన పార్టీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యాకమిటీ చైర్మన్ కొండరాజు పార్వతి, గ్రామ పెద్దలు సాంబశివరాజు, మండల జనసేన నాయకులు అన్నంగి చలపతి, అనిమిశెట్టి మాధవరావు, భైరవరపు రాజశేఖర్, కుంచాల అంకమరావు, గౌడపేరు శివాజీ, ఆలూరి హిమసాగర్, మద్దెల రమేష్, మద్దెల సాయి, మేకపోతుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మునగాకుతో పౌష్టిక ఆహార లోపాన్ని అధిగ మించవచ్చు

### సామాజిక వేత్తయం -మాలకొండా రెడ్డి



**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 3**

కష్ట జీవులు,నిరుపేదలు మునగాకును భుజించడం ద్వారా పౌష్టిక ఆహారలోపాన్ని అధిగమించి ఆరోగ్యముగా జీవిస్తారని ప్రముఖ సామాజిక వేత్త యం. మాలకొండా రెడ్డి తెలిపారు.ముసునూరు కొత్త గిరిజన కాలనీ లో గిరిజనలకు మునగాకు విశిష్టత పై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా మాలకొండా రెడ్డి మాట్లాడుతూ మునగాకును ఆహారములో అధికముగా తీసుకోవడం ద్వారా మధుమేహం,కీళ్ల నొప్పులు, గుండె ఆరోగ్యము,రక్త పోటు, కాలెయం దెబ్బ తినడం, కడుపు పుతాలు,కేన్సర్ అతిసారం వంటి రోగాలను నీయంత్రించవచ్చు అని తెలిపారు.మునగాకు లో విటమిన్ లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి అని తెలిపారు.పేద ప్రజలు,కష్ట జీవులు ఈ ఔషధ గుణాలు కలిగిన మునగాకును ఆహారము లో అధికముగా తీసుకోవడం ద్వారా పౌష్టిక ఆహారలోపాన్ని అధిగమించి ఆరోగ్యముగా జీవిస్తారని తెలిపారు. మునగకాయలు మునగాకును ఎక్కువగా ఉపయోగించుకోవాలని కోరారు. ఉచితము గా మునగ కాయలును పంపిణీ చేశారు. ఈ కార్య క్రమము లో గిరిజన మహిళలు పాల్గొన్నారు.


## గిద్దలూరు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కు లక్ష రూపాయల విరాళం



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

విజయవాడ వరద బాధితుల సహయార్ధం గిద్దలూరు నియోజకవర్గ ఆరు మండలాల ప్రైవేట్ పాఠశాలల నుండి విరాళాలు సేకరించి ప్రకాశం జిల్లా విద్యాశాఖాదికారి డి.సుబద్రా దేవీకి లక్షరూపాయలు అందించేశారు ఈ సంధర్భంగా జిల్లా విద్యాశాఖాదికారి మాట్లాడుతూ విరాళాలు అందించిన ప్రతీ ఒక్క ప్రైవేట్ స్కూలు మేనేజిమెంట్ వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ అపుస్మా పాఠశాలల తరపున పి.సుధీర్ కుమార్ రెడ్డి, జెడ్.చంద్రశేఖర్, కె గణేష్ యాదవ్, షేక్ అచ్చుకట్ల ఖాజావలి, పి.మణిచైతన్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమావేశమైన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు మంగళవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గంలోని సెరికల్చర్, హార్టీకల్చర్, అగ్రికల్చర్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో నమోదైన వర్షపాతం, వర్షాలు, వరదల ఉధృతి వలన నష్టపోయిన పంటల వివరాలు సేకరించి, రైతులకు పంట నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఉద్యానవన పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పిచాలని, రైతాంగానికి ప్రభుత్వం కల్పించే అవకాశాలను క్షేత్రస్థాయిలో తెలియచేయాలన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్న ఎన్డీయే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీ ఏ బాలాజీ నాయక్, సిరికల్చర్ టీపీవో పాండురంగారెడ్డి, హార్టికల్చర్ హెచ్.ఓ లు శ్వేతా, విష్ణు ప్రియ, రెవిన్యూ ఏ ఎస్ ఓ మున్వర్ తదితరులు పాల్గోన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి జీతాలు పెంచాలి

## సిఐటియు డిమాండ్ -ధర్నా చేసిన ఆశా వర్కర్లు

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 03**

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని, వెంటనే వారికి జీతాలు పెంచాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, మండల కేంద్రమైన గుడ్లూరులో ఆశావర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆశావర్కర్లకు అనేక హామీలు ఇచ్చి, జీవోలు ఇవ్వకుండా, గెజిట్లో పొందుపరచడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆశా వర్కర్లతో కలసి సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం అనేక సందర్భాల్లో వినతి పత్రాలు ఇవ్వడం జరిగినదన్నారు. అయినా కూడా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వెంటనే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి వారి వేతనాలు పెంచాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల మీద పని భారం ఎక్కువైందని, వారికిచ్చే జీవితంలోనే, సర్వే రిజిస్టర్లు కొనుగోలు చేయాలని, గర్భిణీ స్త్రీ కాన్పు అయ్యిందాకా ఆమె వెంటే ఉండాలని, ఏ ఆసుపత్రికి వెళితే ఆ ఆసుపత్రికి వెళ్లి ఆమెకు రక్షణగా ఉండి ఎన్ని



రోజులైనా సొంత డబ్బులు ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆశ మెడ మీద కత్తి పెట్టి ప్రభుత్వం, గర్భిణీ స్త్రీ కి ఏమైనా అయితే మీదే బాధ్యత అని ఒత్తిడి చేయడం వల్ల, వీరు భయాందోళనలతో ఉన్నారని వెంకటేశ్వర్లు అన్నారు. వెంటనే వీళ్ళ సమస్యలు పరిష్కారం చేయాలని




ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మారుతీరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ పత్రంలో ఆశా వర్కర్లకు జీతాలు పెంచాలని, ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని, వయసు 62 కు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ పి.లక్ష్మి కుమారి, ఎన్.శేషమ్మ, ఝాన్సీరాణి, రాధా , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాధవమాలలో కొయ్య బొమ్మల బౌగోలిక గుర్తింపునకు అధ్యయన బృందం






**పెన్ పవర్ - ఏర్పేడు.సెప్టెంబరు,03**

మాధవమాల కొయ్య బొమ్మలు బౌగోలిక గుర్తుంపినకు అధ్యానం చేయడానికి మండలంలోని మాధవమాల గ్రామంలోని బాలాజీ వుడ్ కార్వింగ్ సంస్థను జి ఐ అధికారులు శుభజిత్ సాహ, శ్రీవస్తవా లు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాధవమాల గ్రామంలో కళాకారులు తయారు చేస్తున్న కొయ్య బొమ్మలను దేశవ్యాప్తముగా గుర్తింపు పొందడానికి అలాగే కళాకారులు వారు చేసిన బొమ్మలను మార్కెట్ దరకంటే ఎక్కువగా అమ్ముకునటకు జి ఐ దోహదపడుతుందని, అలాగే టూరిజం కూడా మెరుగుపడుతుందని దాని ద్వారా అనేక మంది యత్రికులు, టూరిస్టులు వంటి వారు నేరుగా వచ్చి కొయ్య బొమ్మలు కొనడానికి దోహదపడుతుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటివరకు బౌగోలిక గుర్తింపు కలిగినవి ఇప్పటి వరకు 18 మాత్రమే ఉన్నాయని ఇప్పుడు మాధవమాలను జి ఐ గా గుర్తించల్ని ప్రతిపాదనలు చేయడానికి ఇక్కడికి రావడం జరిగిందని వారు తెలిపారు. ఇక్కడ పరిస్థితులు క్షుణ్ణంగా విచారించి జి ఐ కి సిపారుసు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. జి ఐ గుర్తింపు ద్వారా కళాకారుడు నేరుగా కొయ్య బొమ్మలు అమ్ముకోవచన్ని దాని ద్వారా ఆర్థికంగా ఎదగావచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ వుడ్ కార్వింగ్ సంస్థ ప్రమోటర్ కృష్ణ మూర్తి, సంస్థ అధ్యక్షులు లోకనాదం ఆచారి, కార్యదర్శి రాజాచ్చరి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.


## పొదిలి ఎస్ ఐ ను కలసిన మల్లికార్జున




**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 3**

పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వివేమనను మంగళవారం నాడు మండల తెలుగుదేశం ఎస్సీ విభాగపు నాయకులు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమనను శాలువా, పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ వేమనను కలసిన వారిలో మల్లికార్జున తో పాటు మాజీ ఎంపీటీసీ నరసింహారావు కూడా ఉన్నారు.

## నాగిరెడ్డిపల్లిలో ఘనంగా జనసేన అధినేత పుట్టిన రోజు వేడుకలు



**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 3**

జనసేన అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ పుట్టిన రోజు వేడుకలను కొనకనమిట్ల మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని జనసేన,టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో జై జనసేన,జై పవన్ కళ్యాణ్ ,హ్యాపీ బర్త్ డే జనసేనాని,జై కాశీనాథ్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొని కేక్ కట్ చేసి గ్రామస్థులకు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,టీడీపీ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## యోహాను కుటుంబానికి అండగా ఉంటాం

### తేళ్ల మనోజ్ కుమార్

**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

అమ్మనబ్రోలుగ్రామం ఎస్సీ కాలనీకి చెందిన కాటూరి యోహాను పూరిల్లు షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్ధమైంది.విషయం తెలుసుకున్న నాగులప్పలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.వంట సామాన్లు, బట్టలతో సహా ఇంటిలో ఉన్న 50000 వేల రూపాయలు పూర్తిగా కాలిపోయాయని బోరున విలపిస్తున్న కాటూరి యోహాను కుటుంబానికి తేళ్ల మనోజ్ కుమార్ ధైర్యం చెప్పి నిత్యవసరాల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం చేశారు.. మండల తాహసిల్దార్ తో మాట్లాడి ప్రభుత్వం నుంచి ఆర్థికసహకారం అందించటానికి కృషి చేస్తానని అన్నారు.ఆయన వెంట జనసేన పార్టీ మండల కోశాధికారి మెట్టు సుబ్బయ్య నాయుడు ఉన్నారు.



# శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూపరిపాలన

**నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం సహకారం ఉంటుంది -కోలా ఆనంద్, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్**




**పెన్ పవరద - శ్రీ కాళహస్తి.సెప్టెంబరు 03**




భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ మంగళవారం స్థానిక పట్టణ బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి 100 రోజులు గడవకముందే శ్రీకాళహస్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అవినీతి, అక్రమాలు, ల్యాండ్, మైన్స్ దోపిడీలకు అడ్డుకట్ట వేస్తూ అవినీతి మచ్చలేని అభివృద్ధి కరమైనా ప్రజాపాలన అందిస్తున్నారని తెలియజేశారు. అందుకు నిదర్శనం శ్రీకాళహస్తీశ్వరా స్వామీ వారి ఆలయంలో గత పాలకుల తీరుతో అస్తవ్యస్తమైన ఆలయాన్ని సూక్ష్మంగా ప్రక్షాళన చేయడం, భూదందాలు, ఇసుక దోపిడీలను పూర్తిగా అరికట్టడం జరిగిందని కోలా ఆనంద్ తెలిపారు. గత పాలకుల దోపిడీలకు గురైన వైసీపీ బాధితులకు న్యాయం చేయడంలో భరోసా ఇచ్చి వారికి బాసటగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజల పక్షాన నిలబడుతున్నారని కోలా ఆనంద్ అన్నారు. డబుల్ ఇంజన్ సర్కారుతో శ్రీకాళహస్తిని అన్ని విధాలుగా అభివృద్ధికీ ఎన్డీయే నేతలుగా సుధీర్ రెడ్డి, నేను ( కోలా ఆనంద్ ) ఎనలేని కృషి చేస్తున్నామని అందులో భాగంగా పట్టణ దాహార్తి తీర్చుడానికి పట్టణ అమృత పథకం ద్వారా 24 కోట్లు రూపాయలతో టెండర్లు పిలిచారన్నారు. అలాగే 115 కోట్లు రూపాయలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు టూరిజం డెవలప్మెంట్ కోసం కేంద్ర మంత్రితో కలసి మంజూరు చేయించిన ఘనత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కే దక్కుందని కోలా ఆనంద్ తెలిపారు. గత వైఎస్ఆర్సీపీ పాలనలో నియోజకవర్గంలో ఒక కుటుంబ పాలనలో సాగడం ద్వారా భూదందాలు, ఇసుక దోపిడీలు చేసి నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని కోలా ఆనంద్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నేడు డబుల్ ఇంజన్ సర్కారుతో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా చేసుకుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని కోలా ఆనంద్ ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, "మీడియా ప్రతినిధులు" ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కీ శ్రీకాళహస్తి అభివృద్ధి కోసం సహకరించాలని కోలా ఆనంద్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ఓబీసీమోర్చ రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, జీవి అమర్నాథ్, పట్టణ ఓబీసీమోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, కందాటి మునిరాజ, ముప్పల కుమార్ నాయుడు, మన్నసముద్రం చెంగల్రాయులు రెడ్డి, భరత్ కుమార్ నాయుడు, చొక్కని రవిచంద్ర, పుచ్చకాయలు రమేష్ యాదవ్, సూర బిందు కుమార్, కృష్ణా రెడ్డి, ఇమ్మిడిశెట్టి మోహన్, సింగమాల కుమార్, టి. చెంచురెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను శరణార్థులకు ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేసిన కాకొల్లు, దారపనేని




**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 3**

విజయవాడ నగరాన్ని అతలాకుచలం చేసిన తుఫాను ప్రభావంతో ఎందరో శరణార్థులు ఆహారానికి నోచుకోని తరుణంలో మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మూడవ రోజు అయినా మంగళవారం కూడా శరణార్థులకు డిజిపి ద్వారకా తిరుమలరావు, డి పి టి యు దానం, ఆర్టీసీ రమేష్ ఆదేశాలతో భోజనం ప్యాకెట్లు కాకొల్లు నాగేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ విజయవాడ ను ముంచెత్తిన తుఫాను ప్రభావంతో ఎంతోమంది శరణార్థులకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేసే కార్యక్రమం ద్వారా తమ వంతు ఔన్నత్యాన్ని చాటుకున్నామని వారు తెలిపారు. మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్ర శేఖర్, చెరుకూరి శీను, డాక్టర్ వీరేంద్ర చౌదరి, యలమంచిలి నాని, దుగ్గినేని వెంకట్ భోజనం ప్యాకెట్ల పంపిణీలో పాల్గొన్నారు.

## సింగిల్ విండో విధానం గణేష్ ఉత్సవాలకు అనుమతి

**ఒంగోలు**

**పెన్ పవర్ సెప్టెంబర్ 3**




సింగిల్ విండో సిస్టం ద్వారా గణేష్ ఉత్సవాలకు అనుమతులు పొందాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. ప్రకాశం జిల్లా ప్రజలు 799 5095800 మొబైల్ నంబర్ కు వాట్సాప్ ద్వారా "హాయ్ అని సందేశం పంపిస్తే నిరభ్యంతర పత్రం కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల యొక్క మొబైల్ ఫోన్ కు వస్తుందని ఆయన అన్నారు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని, ఇంతకు ముందు వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ,విద్యుత్ శాఖ మరియు పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర ( ఎన్.ఓ .సి ) పత్రం తీసుకోవలసి ఉండేదని, దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా ప్రజలకు వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించినదని జిల్లా ఎస్పీ తెలియజేసారు.

# కంబాలపాడు గ్రామంలో ఘనంగా పవన్, కాశీనాథ్ జన్మదిన వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 3**



మండలంలోని కంబాలపాడు గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్ చార్జీ ఇమ్మడి కాశీనాథ్ ల పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి జనసేన పార్టీ యువ నాయకుడు జి భార్గవ నాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు జరిపి, అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడంతోపాటు రాష్ట్రాన్ని గ్రీన్ మరియు క్లీన్ గా తీర్చి తీద్దాలని కోరారు అలాగే ఈ వేడుకలకు మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వికసిత ఆంధ్రప్రదేశ్ కోసం చేస్తున్న కృషిని వివరించారు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం అందరూ గట్టి కృషి చేయాలని విజయలక్ష్మి కోరారు అనంతరం ఇమ్మడి కాశీనాథ్, విజయలక్ష్మిలు గ్రామంలో మొక్కలు నాటి, గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేశారు అనంతరం ముఖ్య అతిథి ఇమ్మడి కాశీ నాథ్ శాలువా, పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీరిశెట్టి కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ శ్రీనివాసరావు, దేశం నాయకులు రవికుమార్, జే నరసింహారావు, సిహెచ్ పాపయ్య, కే విజయభాస్కర్ రెడ్డి, గురవయ్యతోపాటు తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పోలీస్ స్టేషన్ లో ఏ.ఎస్.ఐలుగా పనిచేస్తున్న వారికి ఎస్సైలుగా పదోన్నతి



**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 3**

కావలి పట్టణంలో వివిధ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐలు గా పనిచేస్తున్న వారు ఎస్సైలుగా పదోన్నతి పొందారు. ఎన్నో సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తూ, విధి నిర్వహణలో ప్రజలతో సత్సంబంధాలు పెంచుకొని స్టేషన్ కి వచ్చిన వారితో మానవత్వం కలిగి మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులు మరియు విధి నిర్వహణలో, తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి ఉన్నత అధికారుల ప్రశంసలు పొందారు. కావలి రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేయుచున్న జానకిరామ్ రెడ్డి,కావలి డిఎస్పీ ఆఫీస్ లో పనిచేస్తున్న మనోహర్ రెడ్డి, గౌస్ బాషా, తిరుమలరెడ్డి, శ్రీనివాసరావు, అలాగే కలిగిరి సర్కిల్ లో పనిచేస్తున్న శ్రీనివాసులకి పదోన్నతి లభించినది. వీరు ప్రస్తుతం విఆర్ లో ఉన్నారు.

## జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో సీ.ఐ, ఎస్.ఐ మరియు ఉపాధ్యాయులు

**దర్శి,పెన్ పవర్ సెప్టెంబర్ 3**

దరిశి లోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు కుస్తీ పోటీల లో ప్రతిభ చూపారు. రేణిగుంట , తిరుపతి లో జరిగిన 4 వ అంతరాష్ట్ర కుస్తీ పోటీలలో గెలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు చదువుతో పాటు సమానంగా ఆటల పట్ల శ్రద్ధ చూపాలనీ, శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏ.జి.యం అంజయ్య తెలిపారు.. ఈ సందర్భంగా విజేతల తల్లి దండ్రులను సత్కరించారు.ప్రతిభ చూపిన కె.జయ సాయి హర్ష వర్ధన్ రెడ్డి, పి. రాజేంద్ర సాయి, యస్. హేమంత్ లను ఆర్.ఐ అనిల్ , ప్రిన్సిపాల్ ఉదయ శ్రీ , కో ఆర్డినేటర్ వీరాంజనేయులు , వైస్ ప్రిన్సిపాల్ ఖాదర్ భాష గారు, డీన్ రామచంద్ర , ప్రైమరీ ఇంచార్జి




ప్రభావతి , ప్రీ ప్రైమరీ ఇంచార్జి షహనాజ్ , ఉపాధ్యాయులు